# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 03, మే 2025 16 పేజీలు




## వయోపరిమితి పెంపును అమలు చేస్తూ నియామకపు పత్రాలు అందజేసిన డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

16లో...

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో.. వేగం పెంచాలి

### జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలని,ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు ఇన్‌ఛార్జి మంత్రుల నుంచి లబ్దిదారుల జాబితాకు ఆమోదం తీసుకోవాలని అలాగే ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో కనీసం 500 ఇండ్లను కేటాయించి లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు.

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**

- ఇందిరమ్మ ఇండ్లు 600 చదరపు అడుగులకు మించొద్దు
- ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో 500 ఇండ్లు
- ఈనెల 5 నుంచి 20వ తేదీ వరకు 28 మండలాల్లో భూభారతి
- నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి శుక్రవారం నాడు చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణ రావుతో కలిసి భూ భారతి, ఇందిరమ్మ ఇళ్లు, నీట్ పరీక్ష ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లు, ఎస్.పి లతో మంత్రిగారు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ





2లో..

# వెంకట్రావు పేటలో.. చిరుత సంచారం

**కొనరావుపేట, ప్రభాతవార్త**

కొనరావుపేట మండలం వెంకట్రావు పేట పరిసర ప్రాంతాల్లో చిరుత సంచరిస్తున్నట్లు, స్వయంగా చూసినట్లు ఓ వ్యక్తి ఫారెస్ట్ అధికారులకు తెలిపారు. శుక్రవారం 9 రాత్రి గంటల ప్రాంతంలో వెంకటరావుపేట స్టేజి వద్ద పల్లె ప్రకృతి వనం ఆనుకొని ఉన్న గద్దగుట్ట నుంచి ఒక చిరుత గ్రామ పొలాల వైపు వెళుతుండగా, కొండాపూర్ గ్రామానికి చెందిన దండు రవి అనే వ్యక్తి చూసి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్



2లో..

# వివాహిత దారుణ హత్య

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

ఆస్తి తగాదాల విషయంలో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కేంద్రానికి చెందిన అవుదుర్తి మమత భర్త మహేందర్ 35 సంవత్సరాలు కులం మంగలి అనే వివాహితను తన భర్త మహేందర్ గత నెల 26వ తేదీ రోజున హత్య చేసినట్లు కొడిమ్యాల ఎస్సై సందీప్ తెలిపారు. ఇట్టి వివరాల్లోకి వెళితే మృతురాలు మమతను కట్న కానుకలు తీసుకురాలేదని సంతానం లేదని మా



3లో...

నసికంగా వేధించడం అదేవిధంగా తన వల్లనే కుటుంబంలో ఆస్తి తగాదాలు జరుగుతున్నాయని, ఈ తగాదాల విషయంలో తన భార్యను చంపాలని నిర్ణయించుకున్న మహేందర్

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### -రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమీక్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో

16వపేజీలో...

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఇంటి నిర్మాణం 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగేలా కలెక్టర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

అనర్హులని తేలితే ఇండ్ల నిర్మాణం మధ్యలో ఉన్నాకూడా రద్దు చేస్తామన్నారు. లిస్ట్1, లిస్ట్2 , లిస్ట్3 లతో సంబంధం లేకుండా నిరుపేదలను ఎంపిక చేయాలన్నారు.

**5 నుంచి 20వ తేదీవరకు..**

గత నెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో నిర్వహించిన మాదిరిగానే ఈనెల 5వ తేదీ నుంచి 20వ తేదీవరకు జిల్లాకొక మండలం చొప్పున 28 జిల్లాల్లోని 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు.

పైలట్ మండలాల్లో వచ్చిన దరఖాస్తులను ఈనెల 31వ తేదీవరకు పరిష్కరించాలని , పరిష్కారం కాని వాటికి ఎందుకు పరిష్కరించడం లేదనే విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేస్తూ దరఖాస్తును తిరస్కరించాలని కలెక్టర్లకు సూచించారు. 605 మండలాలకు గాను ఇప్పటి వరకు 590 మండలాల్లో అవగాహనా సదస్సులను నిర్వహించడం జరిగిందని ఇందులో 85,527 మంది పౌరులు, 1,62, 577 మంది రైతులు పాల్గొన్నారని తెలిపారు. ప్రభుత్వ భూముల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని, అసైన్డ్ ల్యాండ్‌లకు సంబంధించి పొజిషన్ మీద ఉండి పట్టా లేనివారు, పట్టాఉండి పొజిషన్ మీద లేనివారి వివరాలను సేకరించాలని సూచించారు.

**నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు**

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈనెల 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది రాష్ట్రం నుండి 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని ఇందుకోసం 24 జిల్లాల్లో 190 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరుతోపాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్ లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన సూచనలను ముందుగానే ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల కలెక్టరేట్ నుండి. జగిత్యాల్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత మరియు ఆర్డీవోలు మధుసూదన్ జీవాకర్ రెడ్డి శ్రీనివాస్ ఎమ్మార్వోలు ఎంపీడీవోలు మరియు సంబంధిత పాల్గొన్నారు

# వెంకట్రావుపేటలో చిరుత సంచారం

(మొదటి పేజీ తరువాయి..)

పి శ్రీనివాస్, నిమ్మపల్లి ఎఫ్బి ఓ కే సుదర్శన్, కొనరావుపేట ఎఫ్బి ఓ బి అభిషేక రావు, బేస్ క్యాంప్ సిబ్బందితో అక్కడికి వెళ్లి రవిని విచారణ చేపట్టారు. చిరుత పులి అడుగులు, ఆనవాళ్లను పరిశీలించారు. రవి తాను ట్రాక్టర్ నడుపుకుంటూ వెళ్తుండగా గద్దగుట్ట నుంచి వెంకట్రావుపేట పొలాల వైపు చిరుత వెళ్తుండగా చూసినట్లు ఫారెస్ట్ అధికారులకు తెలిపారు. కొనరావుపేట మండలం శివారు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఒంటరిగా ఎవరు రాత్రిపూట వెళ్ళవద్దని, చిరుత గురించి ఎలాంటి సమాచారం ఉన్న ఫారెస్ట్ అధికారులకు తెలియజేయాలని, చిరుత కు ఎలాంటి హాని తలపెట్ట వద్దని సూచించారు.

## ఘనంగా ఆదిశంకరాచార్యుల జయంతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రం లోని విద్యానగర్లోని శ్రీ సీతారామాంజనేయ దేవాలయంలో శుక్రవారం ఆది శంకరాచార్య జయంతి, రామానుజాచార్య జయంతిని, పురస్కరించుకొని, ప్రముఖ ఆధ్యాత్మిక సేవా తత్పరత కలిగిన పొట్లపల్లి జమున వికాస తరంగిణి మహిళలచే, ఒక వంద ఎనిమిది మంది సభ్యులచే సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం జరిపించారు. ఈ పారాయణం పఠించడానికి, మా తలు అధిక సంఖ్యలో తరలిరావడం జరిగింది. పారాయణం అనంతరం సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం కూడా చేయడం జరిగింది. వచ్చిన అతిథులందరికీ నిర్వాహకులు పొట్లపల్లి జమున అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ ఈవో సురేందర్, ఆలయ అర్చకులు రంజిత్ ఆచార్య బృందం, గీత సత్సంగ్ కార్యదర్శి పాంపట్టి రవీందర్, శివనాత్రి చిరంజీవి, సామాజిక కార్యకర్త, తవుటు రామచంద్రం, మాతలు, భక్తులు, పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



బుగ్గారం మండలంలోని గోపులాపూర్ గ్రామానికి చెందిన మ్యాదరవేని విజయ అనే మహిళ రైతు గేదె శుక్రవారం విద్యుత్ షాక్ తో మృతి చెందింది. రైతు వివరాల మేరకు శుక్రవారం మేతకు వెళ్లిన గేదె కరెంట్ ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఎర్త్ వైరుకు కరెంట్ సరఫరా కావడంతో అటుగా వెళ్లిన గేదెకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు 85000 రూపాయలు ఉంటుందని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ వద్ద నలుగురు రైతుల గేదెలు విద్యుత్ షాక్ తో మృతి చెందాయని, పలుసార్లు విద్యుత్ అధికారులకు గ్రామస్తులు ట్రాన్స్ఫార్మర్ కంచె ఏర్పాటు చేయాలని విన్నవించుకున్న అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్ఫార్మర్ కిందికి ఉండడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి కంచె ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

# కన్నెర్ర చేసిన ప్రకృతి

-జిల్లాలో గాలి దుమారం భీభత్సం

-నెలమట్టమైన భారీ వృక్షాలు

-తెగిపడ్డ విద్యుత్ వైర్లు

-విద్యుత్ శాఖకు తప్పని తిప్పలు



మహబూబాబాద్ బ్యూరో,మే2,(ప్రభాతవార్త):

జిల్లాలో ప్రకృతి కన్నెర్ర చేయడంతో గురువారం వీచిన గాలిభీభత్సం, భారీ వర్షానికి భారీ వృక్షాలు సైతం నెలమట్టమెయ్యాయి. అర్ధరాత్రి ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షానికి విద్యుత్ అంతరాయం కలుగడంతో జిల్లా మొత్తం అందకారంలో మునిగిపోయింది. జిల్లాలోని మహబూబాబాద్ నుండి భద్రాచలం వైపు వేళ్లే జాతీయ రహదారిపై భారీ వృక్షాలు నెలకూలడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మహబూబాబాద్ శివారు అనంతారం, బంచరాయితీండా, చౌళ్లతండా, పెద్దతండా, బయ్యారం ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అదేవిధంగా జిల్లాలో పలు చోట్ల విద్యుత్ స్థంభాలు నెలకొరగడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. దీంతో పాటు రాళ్లతో కూడిన వర్షం కురువడంతో చేతికొచ్చిన పంట నెలపాలైందని రైతులు కన్నీరు మున్నీరు అవ్వుతున్నారు. మరోపక్క ఐకెపి సెంటర్లలో పోసిన ధాన్యం తడవడంతో రైతులు తీవ్ర నిరాశలో మునిగిపోయారు. మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో మున్సిపల్ సిబ్బంది వెంటనే అప్రమత్తమై రోడ్డుకు ఇరువైపుల రోడ్డుకు అడ్డంగా పడిఉన్న చెట్లను జెసిబి సహాయంతో తొలగించారు. అదేవిధంగా జిల్లా కేంద్రం నుండి బయ్యారం మండలం వరకు రోడ్డుకు ఇరువైపుల విరిగిపడి ఉన్న చెట్లను సంబందిత శాఖల అధికారులు తొలగించేలా కృషిచేశారు. అదేవిధంగా మండలంలోని మొట్లతండా గ్రామంలో పిడుగుపాటుకు రెండు గొర్రెలు మృతిచెందాయి. జిల్లాలో మహబూబాబాద్ సర్కిల్ పరిధిలో మొత్తంగా 279విద్యుత్ స్థంభాలు విరిగిపోవడంతో 33-11కెవి ఫీడర్స్ సుమారుగా 90గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో జిల్లా సి.ఎం.డి ఆదేశాల మేరకు అప్రమతమైన మహబూబాబాద్ జిల్లా విద్యుత్‌శాఖ ఎస్.ఈ నరేష్ చౌరవతో ఆయా గ్రామాలకు విద్యుత్‌ను వేగవంతంగా పునరుద్దరించారు. ఎండను సైతం లెక్కచేయకుండా క్షేత్రస్థాయిలో విద్యుత్ అంతరాయంపై చర్యలు తీసుకొని పునరుద్ధరణ కార్యక్రమాన్ని కొనసాగించారు. విద్యుత్‌శాఖ ఎప్పటికప్పుడు అప్రమత్తమై విద్యుత్ మరామత్తు పనుల పునరుద్దరణలో నిమగ్నమైయ్యారు. ఈ పనుల పునరుద్దరణలో డిఈ విజయ్, పెద్దిరాజు, సునితాదేవిలు పర్యవేక్షించంగా ఇంజనీరింగ్ సిబ్బంది, విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# పక్కాగా నీట్ పరీక్ష నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

నీట్ పరీక్షను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఈనెల 4వ తేదీన జరగబోయే నీట్-2025 పరీక్ష గురించి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో మొత్తం రెండుసెంటర్లు ఏబీవీ డిగ్రీ కాలేజ్, జనగామ, ఎంజెపిటి పెంబర్తి లలో నీట్-2025 పరీక్ష కేంద్రాల్లో జరుగుతుందని, ఏబీవీ డిగ్రీ కళాశాలలో 504మంది విద్యార్థులు 42మంది ఇన్విజిలేటర్స్, ఎంజెపి పెంబర్తిలో 78మంది విద్యార్థులకు గాను ఏడుగురు ఇన్విజిలేటర్స్ మొత్తం 49మంది నియమించినట్లు తెలిపారు. ఇన్విజిలేటర్స్ నిర్వహించాల్సిన విధులపై రేపు అవగాహనను సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్ లు వారి వారి పరీక్షా కేంద్రాలలో కల్పించి ఐడీకార్డ్స్ ను అందజేయాలన్నారు. మిగతా ప్రవేశ పరీక్షలకు భిన్నంగా వుండే ఈ పరీక్షను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సి ఉంటుదన్నారు.సెంటర్ లోనికి ఏ విధమైన డిజిటల్, ఎలెక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్, వాచ్, వివిధ ఆభరణాలు, కర్చీఫ్ కూడా అనుమతించవద్దని, అభ్యర్థులు బంగారు ఆభరణాలు, విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. పరీక్ష సమయం మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు అని, మధ్యాహ్నం 1.30 గంటలలోపు వచ్చిన వారిని మాత్రమే సెంటర్‌లోనికి అనుమతిస్తారన్నారు.ఉదయం 10గంటల నుండి ప్రిస్కింగ్, వెరిఫికేషన్ మొదలౌతుందని అడ్మిట్ కార్డు, ఐడీకార్డు లేనిదే సెంటర్‌లోనికి ప్రవేశం లేదన్నారు. మధ్యాహ్నం 1.30లోగా బయోమెట్రిక్, ప్రిస్కింగ్, వెరిఫికేషన్ పూర్తి చేసుకోవాలన్నారు.పరీక్షాకేంద్రం పూర్తి స్థాయిలో సీసీ కెమెరాల నిఘా లో ఉంటుందని, ఎన్‌టీఏ ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరుగుతుందన్నారు. డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ మూడు దశలుగా సెక్యూరిటీ ఉంటుందని, ఎన్‌టీఏ అబ్జర్వర్‌లతో పాటుగా జిల్లా అబ్జర్వర్స్, పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండి పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తారన్నారు. జిల్లా అబ్జర్వర్ గౌసియాబేగం, సిటీ కోఆర్డినేటర్ నర్సయ్య, రెండుసెంటర్‌ల చీఫ్ సూపరింటెండెంట్‌లు రవీందర్ నాయక్ (ఏబీవీ) అనిత (ఎంజేపీటీ) ఇన్విజిలేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కృషితోనే కుల గణనపై కేంద్రం నిర్ణయం

## కాంగ్రెస్ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కృషితోనే కేంద్రం ప్రభుత్వం దేశ వ్యాప్తంగా జన గణనతోపాటు కుల గణనపై చేయాలని నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత్ జోడో యాత్ర ద్వారా దేశం మొత్తం తిరిగిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశంలో ఉ!!న్న బలహీన వర్గాల వారెంతో వారికంత వాటా ఉండాలని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఉన్నప్పుడే బలహీన వర్గాలు బాగుపడతాయని ఆలోచన చేసి ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే తప్పకుండా కులగణన చేస్తామని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం రాహుల్ గాంధీ నాయకత్వంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుల గణన చేసి చరిత్ర సృష్టించారని అన్నారు. ఈ నేపథ్యంలో ఒక కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా కులగణన చేసినప్పుడే బలహీన వర్గాలు బాగుపడతాయని ఓబీసీ సెల్ పక్షాన అనేక పోరాటాలను నిర్వహించాలని దిశ నిర్దేశం చేసి పార్లమెంటు వేదికగా పాత్రికేయుల సమావేశాల వేదికగా అనేక కార్యక్రమాల్లో ఈ డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి దేశ ప్రధానిని ఒప్పించి కులగణన చేపట్టే అంశంలో కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ నిర్ణయం తీసుకోవడంలో ప్రధాన పాత్ర పోషించిన రాహుల్ గాంధీకి, వారి నాయకత్వంలో ఇక్కడ కులగణన చేసి చూపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి,




డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్కకి, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావుకు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకుర్‌లు కుల ఘనన కోసం అనేక పోరాటాలు నిర్వహించిన ఓబీసీ సెల్ లో రాష్ట్ర కమిటీకి రాష్ట్ర అధ్యక్షులు బీసీ కార్పొరేషన్ 2చెర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, జాతీయ కమిటీకి ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీ ఓబిసి పెద్దపల్లి జిల్లా కమిటీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఓబీసీ సెల్ పెద్దపల్లి మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ భూత గడ్డ సంపత్, ఓబీసీ సెల్ పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు ఊరేటి మహేష్, సిరి శ్రీనివాస్, దరువుల రవి తదితరులున్నారు.

# సీఈఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సిఈ ఐఆర్ ద్వారా తిరిగి పొంద వచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరి గురైన 102 మొబైల్ ఫోన్లను ( సుమారు 20లక్షల విలువగల) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సీఈఐఆర్ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ఆర్ఎస్ఐ హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుల్ లతో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 986 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా బాధితులు తమ యొక్క ఫోన్ పోయినా విధానాన్ని వారు ఫోన్ పోయినప్పుడు అవలంబించిన విధానాన్ని తెలియజేశారు. సాంకేతికతను ఉపయోగించి పోయిన సెల్ఫోన్లను తిరిగి కనిపెట్టి తమకు ఇచ్చినందుకు బాధితులు ఎస్పీ కి చాలా ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు. సైబర్ మోసాలపైప్రజలు అప్రమత్తంగా ఉండాలి పెరిగిన సాంకేతిక పరిజ్ఞానికి అనుగుణంగా సైబర్ మోసగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను బురిడి కొట్టించి డబ్బులు దండుకుని మోసాలకు పాల్పడుతున్నారని ఇలాంటి వాటిపై అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒకవేళ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930 ఫోన్ చేయాలని కోరారు. లేదంటే స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ , ఆర్ ఎస్ ఐ కృష్ణ, సి ఈ ఐ ఆర్ టీం హెడ్ కానిస్టేబుల్ మహమూద్, కానిస్టేబుల్ అజర్, మల్లేష్ పాల్గొన్నారు.

# బాల్యమిత్రుని కూతురు పెళ్లికి ఆర్థిక సహాయం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



నిరుపేదైన బాల్యమిత్రుడు దూడం శ్రీనివాస్ కూతురు వివాహానికి బాల్య మిత్రులు 62 వేల 228 రూపాలను బిజెపి జిల్లా నాయకుడు, సామాజికవేత్త, కాంట్రాక్టర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ అందజేశారు. 1992 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు కలిసి నగదును అందించారు. తన కూతురు వివాహానికి ఆర్థిక సాయం చేసినందుకు దూడం శ్రీనివాస్ బాల్య మిత్రులకు కృతజ్ఞతలు తెలిపాడు. ఈ కార్యక్రమం లో గజబీంకర్ శ్రీనివాస్ ,గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కామని వెంకట రమణ, మరియు సర్వర్ పాషా, చిలగాని వెంకటేశం పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్ ఢీ కొని వ్యక్తి మృతి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని టి ఆర్ నగర్ ప్రాంతానికి చెందిన కొడిక్యాల కృష్ణమూర్తి జగిత్యాల పట్టణంలోని నటరాజ్ చౌరస్తా వద్ద శుక్రవారం సాయంత్రం సమయంలో రోడ్డు దాటుతుండగా నిజామాబాద్ నుండి హనుమకొండ వైపు వెళ్తున్న వరంగల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అతివేగంగా అతన్ని ఢీకొట్టడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. బాధి తున్ని హుటాహుటిన స్థానికులు 108 వాహనంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించాగా చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందాడు.

# విచారణ జరిపి విధుల నుంచి తొలగించాలి

## డిఎంకు య్యునైటెడ్ చర్చి పాస్టర్స్ అసోసియేషన్ ఫిర్యాదు

గోదావరిఖని, ప్రభాతవార్త:

క్రైస్తవ మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న అమరేందర్‌పై పూర్తి విచారణ జరిపి అతన్ని విధుల నుండి తొలగించాలని గోదావరిఖని ఆర్టీసీ డిపో మెనేజర్‌కు య్యునైటెడ్ చర్చి పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాస్టర్ యు.తిమోతి పాల్, ప్రధాన కార్యదర్శి పాస్టర్ డి.నిరీక్షణ్ రావు శుక్రవారం ఫిర్యాదు చేశారు. గోదావరిఖని బస్టాండ్ ఆవరణలో బెల్లంపల్లి వాస్తవ్యుడైన దుర్గం ప్రసాద్ అనే క్రైస్తవ మత విశ్వాసి అతని కుమార్తెకు ముక్కు, చెవులు కుట్టించే కార్యక్రమంలో భాగంగా గోదావరిఖనిలో ఉంటున్న అతని బంధువుల వద్దకు వెళ్తున్న క్రమంలో అతని వద్ద ఉన్న సువార్తా కరపత్రాలను బస్టాండ్‌లో ఉన్న ప్రజలకు పంచుతున్న క్రమంలో ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న అమరేందర్ అనే వ్యక్తి సువార్త కరపత్రాలను పంచకుండా అడ్డుపడుతూ బస్టాండ్ ఆవరణలో ఎందుకు సువార్త కరపత్రాలను పంచుతున్నావంటూ అతనిని నానా బూతులు తిట్టి, అతనిపై దాడి చేయడానికి ప్రయత్నించాడని, ఆర్ఎస్ఎస్ వారికి ఫోన్ చేసి వారిచే అతని తప్పు అయిందని భూమికి ముక్కు రాపించి, గుంజీలు తీయించి, అతనికి బొట్టు పెట్టి బలవంతంగా నినాదం చేయించి అతన్ని బెదిరింపులకు గురి చేశారని తెలిపారు. దీనిపై విచారణ జరిపి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్న అమరేందర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్, శ్యాంసన్, డి.ప్రభాకర్, అబ్రహం, జోసెఫ్, జాన్సన్, డానియల్, మలాకి తదితరులున్నారు.



# నేరాలు-దారుణాలు

## చేపల వేట కోసం వెళ్లి వ్యక్తి మృతి

శంకరపట్నం, ప్రభాతవార్త:

మండలంలోని మెట్టుపల్లి గ్రామానికి చెందిన కొల్లూరు చంద్రమోళి భార్య సరవ్వ భార్యాభర్తలు ఇద్దరూ చేపలు పట్టేందుకు చెరువుకు వెళ్లి చేపలు పడుతుండగా భర్త నీట మునిగి మరణించినాడు గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం మెట్టుపల్లి గ్రామానికి చెందిన కొల్లూరి చంద్రమోళి భార్య సరవ్వ తో కలిసి శుక్రవారం సాయంత్రం వారి పొలం పక్కనే ఉన్న చింతకుంట చెరువులోకి చేపలు పట్టేందుకు వెళ్లి చెరో వైపు చీరను పట్టుకొని చేపలు పడుతుండగా భర్త చెరువు ఊబిలో దిగబడిపోయి ఊపిరాడక మరణించినట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు. కళ్ళ ముందే భర్త చనిపోవడంతో ఇల్లాలు రోదన గ్రామస్తులను కంటతడి పెట్టించింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


## పోచంపల్లిలో వృద్ధుడి ఆత్మహత్య

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని పోచంపల్లి గ్రామంలో పోలం పోచాలు( 76) అనే వృద్ధుడి తన ఆరోగ్యం కుదుట పడటం లేదని మనస్థాపంతో ఊరీ వేసుకొని మృతి చెందినట్లు మానకొండూరు సిఐ సంజీవ్ శుక్రవారం తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు పోచాలకు ఇద్దరు కుమారులు, కూతురు, భార్య ఉన్నారు. పోచాలకు గత కొన్ని మాసాలుగా కడుపునొప్పితో బాధపడుతూ ఎన్ని ఆసుపత్రులు తిరిగినా ఆరోగ్యం కుదుటపడకపోవడంతో మనస్థాపానికి గురై ఇంటి ఆవరణలో ఉన్న బాత్రూం వద్ద ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ తెలిపారు.

## తిమ్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చోరీ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గుర్తు తెలియని దుండగులు రాత్రి సమయంలో తలుపులు పాఠశాల బయట లైట్లను ధ్వంసం చేసి లోపలికి ప్రవేశించారని బీరువా తాళలను పగలగొట్టి కొన్ని విలువైన వస్తువులను అపహరించినట్లు అనుమానిస్తున్నారు ఈ విషయాన్ని హెచ్ఎం దేవరకొండ శ్రీనివాస్ పోలీసులకు సమాచారం అందించారు ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు

## వివాహిత దారుణ హత్య

క్యాడిమ్యాల, ప్రభాతవార్త:



ఆస్తి తగాదాల విషయంలో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కేంద్రానికి చెందిన అవుదుర్తి మమత భర్త మహేందర్ 35 సంవత్సరాలు కులం మంగలి అనే వివాహితను తన భర్త మహేందర్ గత నెల 26వ తేదీ రోజున హత్య చేసినట్లు కొడిమ్యాల ఎస్సై సందీప్ తెలిపారు. ఇట్టి వివరాల్లోకి వెళితే మృతురాలు మమతను కట్న కానుకలు తీసుకురాలేదని సంతానం లేదని మానసికంగా వేధించడం అదేవిధంగా తన వల్లనే కుటుంబంలో ఆస్తి తగాదాలు జరుగుతున్నాయని, ఈ తగాదాల విషయంలో తన భార్యను చంపాలని నిర్ణయించుకున్న మహేందర్ గత నెల 26వ తేదీ రోజున హత్య చేసి మృతురాలు మమత యొక్క తల్లిదండ్రులకు తన భార్య కనబడటం లేదని అదే రోజున తెలుపగా మృతురాలు తల్లిదండ్రులు వెతికి 28వ తేదీ రోజున కరీంనగర్ లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా దరఖాస్తు స్వీకరించిన పోలీసులు మహేందర్ ను అతని తల్లిదండ్రులను మమత యొక్క జాడ గురించి నిలదీయగా వారు మాట దాటవేయడంతో వారిపై అనుమానంతో పోలీసులు ఈనెల రెండవ తేదీన తాళం వేసి ఉన్న మహేందర్ ఇంటిని తనిఖీ చేసి చూడగా అందులో తమ కూతుర్ని అల్లుడు అయినా మహేందర్ హత్య చేశాడని గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన మృతురాలి యొక్క తల్లి రాచకొండ పద్మ, భర్త సత్తయ్య కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా దరఖాస్తు స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

# కుల గణన చేసి దేశానికి తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్‌గా నిలిచింది

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కథలాపూర్, ప్రభాతవార్త:



కథలాపూర్ మండల కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొన్న ప్రభుత్వ విప్62 మంది లబ్ధిదారులకు ఉచిత స్ప్రేయర్లు పంపిణి చేసిన ప్రభుత్వ విప్కళ్యాణ లక్షి ్మ,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీకథలాపూర్ ప్రభాత వార్త కుల గణన చేసి దేశానికి తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.. శుక్రవారం కథలాపూర్ మండల కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో పాల్గొన్నారు.. తదానంతరం రైతు వేదికలో కళ్యాణ లక్షి ్మ, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ,రైతులకు అవగాహన సదస్సు లో పాల్గొన్నారు.... ధులూరు గ్రామంలోని శ్రీ సీతారామ స్వామి బ్రహ్మోత్స వాల్లో పాల్గొన్నారు...వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్న సందర్భంగా దేశంలో ఉన్న అసమానతలు తొలగించి కుల గణన చేయాలని సంకల్పించారని,దానికి అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేయడం జరిగిందన్నారు.. అసెంబ్లీలో ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వానికి పంపి దానిని చట్టంగా మార్చి షెడ్యూల్ నైన్ లో చేర్చాలని కోరడమైనదని,నేడూ రాహులు గాంధీ పోరాటం రేవంత్ రెడ్డి ఆలోచన దేశా వ్యాప్తంగా కుల గణన చేయాలని సంకల్పించారు..నేడు కేంద్ర ప్రభుత్వం నిర్ణ యాన్ని కాంగ్రెస్ పార్టీ విజయంగా భావిస్తు న్నమని,కుల గణన చేయడం ద్వార మన రాష్ట్రం దేశానికి ఒక రోల్ మోడల్ గా నిలుస్తుం దన్నారు..వెనుకబడిన వర్గాల లెక్క తేల్చి వారికి ఉద్యోగ, విద్య రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించాలని భారత్ జూడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ సంకల్పించారు..బిసి బిడ్డగా తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు పొన్నం ప్రభాకర్ ప్రవేశా పెడితే , బలపరిచే అవకాశం నాకు లభించిందన్నారు..ఎన్ని అడ్డంకులు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రంలో కూల గణన నిర్వహించి బీసీ ల సంఖ్య 56.36 శాతంగా లెక్క తేల్చారు,దేశంలో కుల గణనపై జరుగుతున్న ఒత్తిడి తట్టుకోలేక బిజెపి ప్రభుత్వం దానికి అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం జరిగిం దన్నారు...

### ప్రజా సంక్షేమానికి పెద్దపీట

రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని విప్ పేర్కొన్నారు.. రైతు వేదికలో అర్హులైన 22 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.. వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ వారి ఆధ్వర్యంలో రైతులకు నిర్వహించిన జీరో టీల్లెటూ మొక్క జొన్న సాగు పై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సు లో పాల్గొనిరైతులకు పలు సూచనలు చేశారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, కథలాపూర్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్ పిసిసి కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్య ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్, వెలిచాల సత్యనారాయణ, వేగ్యారపు శ్రీహరి.రాష్ట్ర ఫిషర్ మెన్ కమిటీ కార్యదర్శి కల్లెడ గంగాధర్, డిసిసి మెంబర్ ధనుంజయ రెడ్డి ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షులు పంబాల శంకర్, బీసీ సెల్ అధ్యక్షుడు అల్లకొండ లింగం గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ, మండల కార్యవర్గ సభ్యుడు జవ్వాజి రవి మండల్ సోషల్ మీడియా కన్వీనర్ కూన అశోక్ , తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలి

## ఇంటర్ పరీక్ష ఫలితాలపై కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అసంతృప్తి

కోరుట్ల, ప్రభాతవార్త:

విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాల్సి న గురుతరమైన బాధ్యత అధ్యాప కులపై ఉందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ గారు అన్నారు..శుక్రవారం కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల ప్రిన్సి పల్, అధ్యాపకులతో ఇంటర్ మీడియట్ పరీక్ష ఫలితాలపై ఎమ్మెల్యే గారు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో నియోజక వర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఆశించిన స్థాయిలో ఉత్తీర్ణత సాధించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ కళాశాలలో నిష్ణాతులైన అధ్యాపకులు ఉన్న విద్యార్థులు వెనుకబడి పోవడానికి కారణాలను అన్వేషిం చాలన్నారు. మల్లాపూర్ మండలానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కేవలం ఐదు శాతం ఉత్తీర్ణత సాధించడం పై అధ్యాప కులను మందలించారు.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుల బోధన తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను గాడిలో పెట్టాల్సి న బాధ్యత అధ్యాపకులపై ఉందని నొక్కి చెప్పారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ చూపాల న్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలన్నారు.విద్యార్థుల నడవ డికపై తల్లిదండ్రులకు సూచనలు అందిస్తూ జవాబుదారీగా నిలవాల్సి న బాధ్యత అధ్యాప కులపై ఉందన్నారు. అధ్యాపకులు తమ విద్యాబోధనలో ఎలాంటి లోపం లేదని విద్యార్థులు కళాశాలకు సక్రమంగా హాజరు కావడం లేదని, కళాశాలలో మౌలిక సదుపా యాలు లేవని పలువురు అధ్యాపకులు



సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు.విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని, అవసరమైన బాత్రూములు, మరుగుదొడ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నారాయణ, కోరుట్ల, మెట్పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మండ లాలకు చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ లు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవులు చేపట్టిన పద్మశాలీలకు సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

పట్టణంలోని పద్మశాలీలు వివిధ రంగాలలో ఉన్నత పదవులు చేపట్టిన సందర్భంగా పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం, యువత ఆధ్వ ర్యంలో ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్‌గా గెలు పొందిన ప్రముఖ వ్యాపారవేత్త గుంటుక చంద్ర ప్రకాష్, లయన్స్ క్లబ్ మైక్రో కేబినెట్ మెంబర్ ఆడెపు మధు, కోరుట్ల బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా గెలుపొందిన న్యాయవాది కస్తూరి రమేష్, కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైన న్యాయవాది చింతకింది ప్రేమ్ కుమార్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గోనె రాజేష్ ఖన్నా, కోరుట్ల కెమెరా క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన తడుక సత్యనారాయణ, అతి పురాతన దేవా లయం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్తగా ఎన్నికైన కటుకం దివాకర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్, టిఆర్పిఎస్ కార్యదర్శి జిల్లా ధనుంజయ్, గడ్డం మధు, ముల్కా ప్రసాద్, ముంబై సంఘ ఉపాధ్యక్షులు



జిల్లా శేఖర్, ఆడెపు నరేష్, టీచర్ కైరంకొండ, ఎంబేరి సత్యనారాయణ, నల్ల రమేష్, తడుక రాజేంద్రప్రసాద్, సంఘ ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, కోశాధికారి అందె రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఎక్కలదేవి ర్నాచందర్, గాజుల మధు, యువత కోశాధికారి రుద్ర విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న రామకృష్ణ విద్యార్థుల సిగ్నేచర్ డే వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల కోరుట్లలో 2022 2025 బ్యాచ్ బీఎస్సీ విద్యార్థులు సిగ్నేచర్ డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ కళాశాలలో జరిగిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, ఆటపాటలతో ఉల్లాసంగా గడిపి వారి యొక్క స్నేహం కలకాలం వర్ధిల్లాలని, ఎవరు ఏ స్థాయిలో ఉన్నా కూడా కష్టాల్లో మరియు సుఖాల్లో ఒకరికొకరు అండగా నిల వాలని ఒకరి సంతకాలని ఒకరు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త



# ఘనంగా సీతారామస్వామి బ్రహ్మోత్సవాలు

కథలాపూర్ ప్రభాతవార్త:



మండలంలోని దూలూరు గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్స వాలు శుక్రవారం ఘనంగా జరిగాయి, ఉదయ్తే పూర్వం నుండి ఈ బ్రహ్మోత్స వాల్లో సీతా రామచంద్రస్వామిని వివిధ రకాల పూజల తో అర్చనలు. ఉత్స వాలు నిర్వహించారు, మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు, స్వామి వారిని దర్శించుకుని పూజలు అర్చనలు నిర్వహించి, స్వామివారికి అభిషేకాలు, గంధము పువ్వులతో, దూప దూప ద్వీప నైవేద్యాలతో స్వామివారిని భక్తి శ్రద్ధలతో పూజించారు. సీతారామచంద్రస్వామిని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, వేములవాడ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జ్ చెల్మెడ లక్షీ ్మ నరసింహారావు,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి లు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్త ఆకుల లక్షీ ్మనారాయణ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య గంగాధర్, మాజీ సర్పంచ్ గుండారపు గంగాధర్, దయ్యా లక్షి ్మ నరసయ్య, వెంకటేశ్వరరావు డిసిసి నెంబర్ ధనుంజయ రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు వేగ్యారపు శ్రీహరి, నాయకులు కాయితి నాగరాజు, ఎండి అజీమ్, మామిడిపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిబిరాన్ని సందర్శించిన ఎంఈఓ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



ప్రాథమిక పాఠశాల యస్ ఆర్ యస్ పి క్యాంప్ గడి కల్లూరు రోడ్ కోరుట్ల లో విద్యార్థుల సౌకర్యార్థం కొరకు రాష్ట్ర ప్రభుత్వంచే పదిహేను రోజులు ఏర్పాటు చేసిన వేసవి శిబిరాన్ని సందర్శించి సమ్మర్ క్యాంప్ లో విద్యార్థులు ఖోఖో, వాలీబాల్, యోగ, ఫైన్ ఆర్ట్స్, అథ్లెటిక్స్, కరాటే, డ్రాయింగ్, అవుట్ డోర్ గేమ్స్, వేదిక్ గణితం, సంగీతం, ఆటలు నిర్వహిస్తున్న తీరును, విద్యార్థులకు ఉదయం అల్పాహారం ఇస్తున్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నరేశం, కంప్లేస్ ప్రధానోపా ధ్యాయులు కృష్ణ మోహన్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, ఉపాధ్యాయులు పూర్ణ చందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరుట్ల బార్ కౌన్సిల్ సందర్శించిన సునీల్ గౌడ్

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కుంచ సునీల్ గౌడ్ కోరుట్ల బార్ అసోసి యేషన్‌ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన బార్ అసోసియేషన్ సభ్యులతో ముచ్చ టిస్తూ, న్యాయవాదుల హక్కుల రక్షణ కోసం ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావడంలో తమ కృషిని వివరించారు. అలాగే న్యాయవాదుల సంక్షేమానికి రాష్ట్ర బార్ కౌన్సి ల్ అమలు చేస్తున్న వివిధ పథకాలు, ఉపకారాలు గురించి తెలిపారు.అనంతరం బార్ అసోసియేషన్ తరపున ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు కస్తూరి రమేష్, జాయింట్ సెక్రటరీ చిలివేరి రాజశేఖర్, ట్రెజరర్ చింతకింది ప్రేమ్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గోనే సదానంద్ నేత, లేడీ రిప్రెసెంటేటివ్ అంబల్ల నాగ నిర్మల, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీలు ఫసియుద్దిన్, సుతారి నవీన్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ రాసభక్తుల రాజశేఖర్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో పాసైన విద్యార్థులకు అభినందనలు

**ఫెయిల్ అయిన విద్యార్థులు నిరుత్సాహ పడవద్దు**

**-కష్టపడి చదువుకొని పాస్ కావాలి**

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విద్యార్థులు కష్టపడి చదువుతేనే విజయాలు సాధిస్తారని ఫెయిల్ అయిన విద్యార్థులు కష్టపడి చదువుకొని విజయం సాధించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ విద్యార్థులకు సూచించారుజగిత్యాల జిల్లా 2025 విద్యా సంవత్సరంలో పదో తరగతి ( ఎస్ ఎస్ సి) పరీక్ష ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలో 4 వ స్థానం సాధించిన జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన చూపి నందుకు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఆయన హృదయ పూర్వకంగా అభినందించారు. అలాగే, తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులు నిరాశ పడకూడదని, ఇది ఓ దశ మాత్రమేనని, ప్రయత్నాలు కొనసాగిస్తే విజయం తప్పదని అలాగే ఫెయిల్ అయిన విద్యార్థులను త్వరలో నిర్వహించే పరీక్షకు సన్నద్ధం చేయాలని అం దుకు సరైన



చర్యలు చేపట్టాలని సూచించారు కలెక్టర్ ఉద్దేశపూర్వకంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ కె రాము కో ఆర్డినేటర్లు సిహెచ్ సత్యనారాయణ. కే రాజేష్ మహేష్ , తదితరులు పాల్గొన్నారు

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

రాయికల్ ప్రభాతవార్త:



జన గణన తో పాటు బీసీ ల కుల గణన ఆర్డినెన్సును కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదించిన సందర్భంగా మన ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రాయికల్ మండల మరియు పట్టణ శాఖ నాయకులు ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా అధ్యక్షులు తోపారపు ఆసన్న మాట్లాడుతూ భారత దేశంలో జన గణనతో పాటు కుల గణన కూడా చేపట్టడం ప్రజానీకానికి ఎంతో హర్షనీయమైనదని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఓబీసీలకు ఉన్నత అవకాశాలు అందుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాయికల్ మండల మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, అన్నవేణి వేణు, రాయికల్ పట్టణ ప్రధాన కార్యదర్శి బోడుగం శ్రీకాంత్ రెడ్డి, కుంబోజి రవి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సూరతాని భాగ్యలక్ష్మీ ౖ, కిషన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురుమ మల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యంరెడ్డి, కురుమ నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు మచ్చ నారాయణ, గాజెంగి అశోక్ జి, మాజీ అధ్యక్షులు ఆసరి మల్లేష్, ఉపాధ్యక్షులు కునరపు భూమేష్, కడర్ల శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, కార్యదర్శి సామల సతీష్, చంద రమేష్, బీజేవైఎం నాయకులు సాయి రాజ్ గౌడ్, రవి కిరణ్, కొక్కు రాజు, దళిత మోర్చా అధ్యక్షులు బన్న సంజీవ్, కార్యదర్శి రాజేష్, అందె శంకర్, భూత్ అధ్యక్షులు అందె శంకర్ దాసరి సంతోష్, కురుమ ప్రేమ్ రెడ్డి, సంజీవ్, అల్లె నర్సయ్య, కైరాం సుదర్శన్, డిష్ రెడ్డి, సురేందర్, అజయ్ చింతల, పాలెపు చందు తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ మండల తహసీల్దార్‌గా వహీదుద్దీన్

సారంగాపూర్ ప్రభాత వార్త:



మండల తహసీల్దార్‌గా ఎండీ వహీదుద్దీన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కోనాపూర్, లక్షి ౖ దేవిపల్లే, రేచపల్లి, లచ్చునాయక్ తండా పోతారం బట్టపల్లి గ్రామాల్లో ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల లను పరిశీలించారు వారితో పాటు నాయబ్ తహసీల్దార్ రాజశేఖర్, రెవె న్యూ ఇన్స్పెక్టర్ వెంకటేష్, రెవెన్యూ అధికారులు మల్లేశం, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట పోరండ్ల గ్రామస్తులు ఆందోళన

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

గిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట పోరండ్ల గ్రామానికి చెందిన మహిళలు శుక్రవారం ఆందోళన చేపట్టారు గ్రామానికి చెందిన పడిగెల మల్లారెడ్డి 27042025 రోజున గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా గురువారం రోజున చికిత్స పొందుతూ మరణించాడు ఇందుకు బాద్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు రూరల్ సీఐ కృష్ణారెడ్డి మాట్లాడుతూ పడిగెల మల్లారెడ్డి కుటుంబానికి పడిగెల గంగారెడ్డి పడిగల జనార్దన్ రెడ్డి రాజిరెడ్డి కుటుంబాల మధ్య గత 20 ఏండ్లుగా భూ వివాదాలు జరుగుతున్నాయని పలుమార్లు రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా రూరల్ ఎస్సై రూరల్ సీఐ తగాదాలకు కారణమైన భూమి దగ్గరికి వెళ్లి విచారణ చేశామని భూ వివాదం అవడంతో రెవెన్యూ లేదా కోర్టు ద్వారా సమస్య పరిష్కరించుకోవాలని వారికి సూచించామని భూమి వద్ద ఎలాంటి గొడవలు చేసిన వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని తెలిపామన్నారు మల్లారెడ్డి ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో అతని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తగిన ఆధారాలు సేకరించి నిందితులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి రఘువరన్

సారంగాపూర్ ప్రభాత వార్త :



మండలం లో కోనాపూర్, లక్షీ ౖదేవిపల్లి రేచపల్లి పలు ధాన్యం కొను గోలు కేంద్రాలను జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి రఘువరన్ సందర్శించి, వరి ధాన్యం సేకరణను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, చూడాలి అన్నారు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన 24 గంటల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు వేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వాహిదోద్దీన్, నాయబ్ తహసీల్దార్ రాజశేఖర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేష్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఫీల్డ్ అసిస్టెంట్ల జీతాలు చెల్లించాలి

**డీఆర్డీఏ పీడీ కి ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న మాకు గనాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం రమేష్ పేర్కొన్నారు ఈ మేరకు జగిత్యాల పిడి రఘు వరణ్ కు గడ్డం రమేష్ ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లు శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు. పీడీ స్పందిస్తూసంబంధిత కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళి తొందరలోనే జీతాలు వచ్చేలా చూస్తానని తెలియజేశారని రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రతి రోజు జాబ్ కార్డు కలిగిన కూలీలను ఉపాధి పనులకు తీసుకెళ్లి పనులు చేస్తూ, రికార్డులు రాస్తూ ప్రభుత్వ పథకాన్ని సాధ్వినియోగం చేయడానికి ఎండకు, వానకు, చలిని భరిస్తూ గుట్టల్లో, చెరువుల్లో, కుంటల్లో బాధ్యతగా పనిచేయిస్తున్న మమ్మల్ని ప్రభుత్వం పట్టించుకోవపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం మా బాధలను అర్థం చేసుకుని వెంటనే వేతనాలు చెల్లించాలని రమేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం రాజా గౌడ్, గోనపల్లి మహేష్ , లక్మన్, తిరుపతి , రేవతి , జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ కార్యవర్గం పాల్గొనడం జరిగింది

# జగిత్యాల వార్త

## బీర్పూర్ మండల కేజీబీవీ పాఠశాలలో అడ్మిషన్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

బీర్‌పూర్-ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో తుంగూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆరవ తరగతి నుండి 8వ తరగతి వరకు బాలికల ప్రవేశం కొరకు అడ్మిషన్లు ప్రారంభించినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ రజిత తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అప్లై చేసుకోవాలనుకునే బాలికలు తుంగూరు గ్రామంలో కోల్వాయి రోడ్డు అంబేద్కర్ విగ్రహం దగ్గరలో ని కేజీబీవీ పాఠశాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వారి ఆధార్ కార్డును తీసుకొని సంప్రదించగలరని తెలిపారు. కేజీబీవీ పాఠశాలకు సంబంధించి ఇతర వివరాల కోసం పాఠశాల ప్రధానోపాధ్యాయులు 8008299004, మరియు సిబ్బంది 9652089553, 8374990831, లలో సంప్రదించగలరని తెలియజేశారు. బాలికలకు అన్ని రకాల హాస్టల్ వసతితో అన్ని రకాల సౌకర్యాలతో ప్రభుత్వం పేద బాలికలకు ఉచిత విద్య అందించాలని బీర్పూర్ మండలం లో బాలికల హాస్టల్ తో పాఠశాలను ఏర్పాటు చేశారు. బీర్పూర్ మండలంలో బాలికలు చుట్టుపక్కల గ్రామాల బాలికలు హాస్టల్లో ఉండి చదువుకోవాలనుకునే వారికి ఇదొక మంచి అవకాశం. ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా నాణ్యమైన విద్యానందిస్తూ అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం ద్వారా అందిస్తున్న అవకాశాన్ని చుట్టుపక్కల గ్రామాలలో విద్యార్థినిలు వినియోగించుకోగలరని తెలియజేశారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (మే 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలు తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. గారు సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## కుల గణనతోనే సామాజిక న్యాయం

బీర్ పూర్ మండల బిజెపి ఆధ్వర్యంలో

నరేంద్ర మోడీ అరవింద్ చిత్రపటాలకు పాలాభిషేకం

బీర్‌పూర్-ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో తుంగూరు గ్రామంలో బీర్పూర్ మండల బిజెపి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలలో జనాభా లెక్కల తో పాటు కులగణన చేయాలని బిల్లు చేయడం స్వాగతించదగ్గదని కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపడానికి స్వాగతిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ధర్మపురి అరవింద చిత్రపటాలకు గురువారం రోజున పాలాభిషేకం చేశారు. సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశంలో సామాజికంగా వెనుకబడిన వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం కులగణనను చేపడుతుందన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి సైతం అభివృద్ధి ఫలాలు అందినప్పుడే దేశం అన్నిరంగాలలో ప్రగతి సాధిస్తుందన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనే సిద్ధాంతంతో నరేంద్ర మోడీ దేశ ప్రజలందరి అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల బిజెపి అధ్యక్షులు నరసయ్య, బిజెప నాయకులు ఘర్మకుర్తి రమేష్, శ్రీపతి రమేష్, ఒగుల అజయ్, మామిడిపల్లి లింగన్న, బందారి రవి, ఉయ్యాల స్వామి, భూమేష్, నగేష్, వివిధ గ్రామాల బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తుది జాబితా రెండు రోజులలో తయారు చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల తుది జాబితా 2



రోజులలో తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ధృవీకరణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మొదటి విడతల్లో పాలకుర్తి మండలానికి 594 అంతర్గాం మండలానికి 512 ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం కేటాయించిందని, ఇందిరమ్మ కమిటీల నుంచి సేకరించిన ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. రాబోయే రెండు రోజులలో ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు ప్రకారం అర్హులో కాదో తేల్చాలని, అనర్హులు ఎవరైనా ఉంటే జాబితా నుంచి తప్పనిసరిగా తొలగించాలని, 2 రోజులలో తుది లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. మండలాల్లో తుది లబ్ధిదారుల జాబితా సిద్ధం చేస్తే జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, వీటిని త్వరగా గ్రౌండ్ చేసుకుంటే వర్షాకాలం లోపు నిర్మాణ పనులు ప్రారంభించ వచ్చని అన్నారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తాహసిల్దార్ జ్యోతి, పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## పట్టణ పచ్చదనానికి మొక్కల పెంపకం

**మున్సిపల్ కమిషనర్ మోహన్**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణ పచ్చదనానికి మొక్కల పెంపకం చేయాలని,మున్సిపల్ పరిధిలో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటితే,వాటి వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగకరం అని మున్సిపల్ కమిషనర్ మోహన్ పేర్కొన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని జాతీయ రహదారిపై నూతన డివైడర్ల మధ్య కమిషనర్ మోహన్ శుక్రవారం పూల మొక్కలను నాటారు.అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. నేషనల్ హైవే నూతన డివైడర్ పై 200 వందల పూల మొక్కలు పెట్టించడం జరుగుతుందని,పట్టణంలోని డివైడర్లపై నాటిన మొక్కలను సర్వ సుందరంగా కటింగ్ చేస్తూ వచ్చిపోయే ప్రజలకు ఆకర్షితంగా కనిపించేలా చేస్తున్నామని తెలిపారు.ప్రతిరోజు రెండు పూటలా నాటిన మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీరు పట్టాలని, డివైడర్ మధ్యలో పిచ్చి గడ్డిని తొలగించాలని సిబ్బందిని ఆదేశించినారు. ఈకార్యక్రమంలో ఏ ఇ తిరుపతి,ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్, నిజాం,అశోక్,నరేష్ హరితహారం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవుడిపై జరిగిన అవమానకర ఘటనపై చర్యలు తీసుకోవాలి

**గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**

గోదావరిఖని, ప్రభాతవార్త:

మత స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ గోదావరిఖని బస్ స్టాండ్‌లో ఓ క్రైస్తవుడిపై జరిగిన అవమానకర ఘటనపై చర్యలు తీసుకోవాలని గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనా రెడ్డికి ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ ఎం.మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాస్టర్ పి.డ్కిలెట్ శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఏప్రిల్ 30 బుధవారం గోదావరిఖని బస్ స్టాండ్‌లో చోటుచేసుకున్న ఒక సంఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోందని, అందులో ఓ క్రైస్తవ వ్యక్తి మతపరమైన కరపత్రాలు పంచుతున్నాడన్న కారణంతో, కొంత మంది మతోన్మాదులు అతనిని బలవంతంగా బస్టాండ్‌లో మోకాళ్ళ మీద కూర్చొబెట్టి, ముక్కు భూమికి రాయించి, బూతులు మాట్లాడుతూ అవమానకరంగా వ్యవహరించారని, అంతేకాక, బలవంతంగా మతమార్పిడి చేయించారని, ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైన చర్యని అన్నారు. ఈ చర్యను గోదావరిఖని క్రైస్తవ సమాజం తరపున తీవ్రంగా ఖండిరచారు. ఈ ఘటన క్రైస్తవుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని, భారత రాజ్యాంగం ప్రతి ఒక్క పౌరునికి మత స్వేచ్ఛను ఇచ్చిందని, ప్రతి ఒక్కరికి తన విశ్వాసాన్ని ప్రకటించుకునే హక్కు ఉందని, అయినప్పటికీ కొంత మంది వ్యక్తులు స్వయంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని మతం పేరుతో భయ భ్రాంతులకు గురిచేసే విధంగా వ్యవహరించడం



గమనార్హమని అన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని, ఈ చర్యకు మద్దతుగా వ్యవహరించిన బస్ స్టాండ్ సెక్యూరిటిని తక్షణం సస్పెండ్ చేసి, దర్యాప్తు జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో గోదావరిఖని ప్రాంతంలో మత సామరస్యం నిలుపుకునే విధంగా, ఇలాంటి చర్యలు మరల జరగకుండా ముందస్తు జాగ్రత్త

# వైభవంగా తిరునక్షత్ర మహోత్సవం

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మండలం లోని బండాలింగాపూర్ గ్రామంలో ఎంబర్ మనారు దేవస్థానంలో భగవద్ రామానుజాచార్యుల, ఎంబేరుమనారుల తిరునక్షత్ర మహోత్సవము శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా వడగనబి పీఠాధిపతులు కుమారం సీతా రామశాస్త్రి విచ్చేసి..భగవథ్ రామనుజాచార్యుల గూర్చి ప్రవచించారు. ఈకార్యక్రమములో గన్నారం నరసింహ చారి, ఇల్లెందుల కృష్ణమాచారి, శ్రీపాద రంగయ్య చారి,బట్టల చారి, సిమెంట్ చారి,నాంపల్లి శ్రీనివాస్, కథలాపూర్ లక్ష్మణ చారి, నిర్మల్ శ్రీనివాస్,ఎంబెరు మనారు,తునికి అనంత రాములు, తదితరులు పాల్గొనగా..మాతామనులు, భక్తులు తిరునామములు, కీర్తనలు ఆలపించారు.ఈకార్యక్రమానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఏంబేరు మనారు దేవాలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# నల్ల చట్టాలకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ

కోరుట్ల, ప్రభాతవార్త:




నల్ల చట్టాలకు వ్యతిరేకంగా బారి ర్యాలీని షికారి పెట్రోల్ పంపు నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా తెచ్చిన వక్ఫ్ బోర్డ్ సవరణల చట్టం రాజ్యాంగ విరుద్ధం అని ఈ చట్టం ద్వారా ముస్లిం ప్రజానీకాన్న, ముస్లింలకు చెందిన వక్ఫ్ ఆస్తులకు, ఇస్లాం ధార్మిక వ్యవస్థకు అలాగే ఇస్లాం ధార్మిక ఆస్తులైన మస్జీద్, మదర్సాలు, దర్గాలు, ఖబ్రస్తాన్, ఇస్లాం సామాజిక సేవ సంస్థలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఇలాంటి నల్ల చట్టాలను ముస్లిం సమాజం ఎప్పటికి సమతించారన్నారు. అలాగే ఈ నల్ల చట్టాలను ప్రభుత్వం రద్దు చేసే వరకు ఈ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటామనిన్నారు. ఈ నల్ల చట్టాలను రద్దు చేసి పాత వక్ఫ్ బోర్డ్ చట్టలనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణానికి చెందిన ముస్లిం నాయకులు, ముస్లిం ప్రజలు పాల్గొన్నారు...

# ధాన్యం తూకంలో ఖచ్చితత్వం పాటించాలి

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు**

మల్లాపూర్,ప్రభాతవార్త:



ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు ధాన్యం తూకంలో ఖచ్చితత్వం పాటించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూవ్వాడి కృష్ణారావు కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించారు.మల్లాపూర్ మండల కేంద్రంతోపాటు,గుండ0పెల్లి గ్రామంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతడుపుల పుష్పలత తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జువ్వాడి కృష్ణరావు సందర్శించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుంద్ర శ్రీనివాసరెడ్డి,స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇట్టడి నారాయణరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం, రమణీయం వెంకన్న కళ్యాణం

**ప్రత్యేక పూజలు చేసిన నాయకులు**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

అంగరంగ వైభవంగా వెంకన్న కళ్యాణం చూడముచ్చటగా జరిగింది. ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శుక్రవారం అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం వేద పండితుల మధ్య కమనీయం రమణీయంగా ఘనంగా జరిగింది. ఆలయానికి కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు చేరుకొగా వేద పండితులు వీరిని పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. అనంతరం నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ జాతరకు అన్నదాన దాత దివికొండ సునీల్ రావు రత్నకుమారి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ భాస శ్రావణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, విడిసి సభ్యులు లోక రమణ రెడ్డి, లక్పత్ రెడ్డి, ధర్మారపు సుధాకర్, బోడ రమేష్, గడియల నర్సయ్య, ఏనుగు భూమయ్య, లోకి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ఆదిశంకరాచార్యుల జయంతి ఉత్సవాలు

ధర్మపురి,ప్రభాతవార్త:

ధర్మపురి క్షేత్రం లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గల శ్రీ ఆది శంకరాచార్యుల వారి జయంతి ఉత్సవాలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిశంకరాచార్యులు, శారదా దేవికి ఉదయం వేళలో అర్చకులు వేద పండితులు మాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అష్టోత్తరం పూజ, పంచోపనిషత్తులతో అభిషేకం, హారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.స్థానిక భక్తులతో పాటు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం తో పాటు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకుని పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారానికే "ఎమ్మెల్యే ఆన్ వీల్స్" కార్యక్రమం

ఇల్లంతకుంట, ప్రభాత వార్త:

ఎమ్మెల్యే ఆన్ వీల్స్' కార్యక్రమాలతో ప్రజలకు మరింత చేరువగా ఉంటానని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయతెలిపారు. మండలంలోని అనంతారం గ్రామంలో ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న క్షేత్ర స్థాయి సమస్యలను ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి గ్రామస్తులు తీసుకురాగా, వాటిని తక్షణమే అధికారుల సాయముతో పరిష్కరించారు. ఆయన మాట్లాడుతూ రీచ్ ది అన్ రీచ్డ్ అనే థీమ్ తో ఎమ్మెల్యే అన్ వీల్స్ కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సమస్యలను తెలుసుకోవడమే కాకుండా వాటిని పరిష్కరించేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేలా ఎమ్మెల్యే ఆన్ వీల్స్ అనే యాప్‌ను తయారు చేయించి ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంచామని సూచించారు. ఈ యాప్‌ను నియోజకవర్గంలోని 2.28 లక్షల మంది ఓటర్ల ఐడీకి అనుసంధానం చేయించామని వెల్లడించారు. ఓటర్లు తమ సమస్యలను నేరుగా ఈ యాప్‌లో నమోదు చేసుకుంటే వాటిని అధికార బృందం పరిశీలించి పరిష్కరిస్తుందని వివరించారు. పరిష్కారాలను, ఇతరత్రా సమాచారాన్ని నోటిఫికేషన్ల ద్వారా ఆయా ఫిర్యాదుదారులకు పంపిస్తారని పేర్కొన్నారు. ప్రజలు తమ ఇంటి నుంచే తమ సమస్యను విన్నవించుకునే అవకాశం స్థాయి తెలుసుకునే అవకాశం కల్పించే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎమ్మెల్యే ఆన్ వీల్స్ అనే యాప్‌ను డిజైన్ చేసి యాప్ స్టోర్‌లో అందుబాటులో ఉంచామని ఎమ్మెల్యే తెలిపారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు, అవసరమైతే సంబందిత



మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెవెన్యూ, పంచాయితీ రాజ్, పోలీస్, తదితర శాఖల పరిధిలో ప్రజలకు సమస్యలు ఉంటే తెలియజేయాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతారం గ్రామంలో డ్రైనేజీ, సీసీ రోడ్లు, తదితర అభివృద్ధి పనులకు వెంటనే నిధులు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంజూరు చేశారు. కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంలో మళ్లీ తిరిగి అసైన్ మెంట్ కమిటీల ద్వారా నిరుపేద ప్రజలకు భూమిని పంపిణీ చేసే సౌకర్యం ఉంటుందని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, పెన్షన్, 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగానికి గ్యాస్ సబ్సిడీ, తదితర అంశాలపై ప్రజలు లేవనెత్తిన సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. వారములో మూడు రోజులు ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం అర్హులైన 67మంది లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సాయనిది చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ ఈఈ సుదర్శన్ రెడ్డి, తహశీల్దార్ ఫారుక్, ఎంపీడీఓ శశికళ, సీఐ మొగిలి, ఎస్సై శ్రీకాంత్, ఎంపీఓ శ్రీనివాస్, రెవెన్యూ, పంచాయితీరాజ్, సెస్ అధికారులు, నాయకులు భాస్కర్ రెడ్డి, ఐలయ్య యాదవ్, మహేందర్ రెడ్డి, ప్రసాద్, పసుల వెంకట్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు క్షేత్ర స్థాయి సిబ్బంది వినతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



సమస్యలు పరిష్కరించాలని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు విన్నవించారు. ఇల్లంతకుంట మండలములో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కు వినతి పత్రం అందించారు. గత నాలుగు నెలల నుండి వేతనాలు రాక ఇబ్బంది పడుతున్నట్లు పేర్కొన్నారు. గతంలో మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే స్పందించి రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రాజు , మమత, పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సరములో ప్రవేశాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానించినట్లు ప్రిన్సిపాల్ గంగాధర్ తెలిపారు. 202526సంవత్సరానికి గాను ఎంపీసీ, బై పీసీ, సిఈసి, ఎంఈసి బ్రాంచుల్లో ఒక్కొక్క దాంట్లో 40 సీట్లు ఉన్నాయన్నారు. ఈ నెల 5వ తేదీ నుండి 20 వరకు ఆన్ లైన్ లో విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. ఈ నెల 26 న ఎంపికైన విద్యార్థుల తుది జాబితా విడుదల చేస్తామని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## హామీల అమలుకు నోచుకోని ప్రభుత్వం

ఇల్లంతకుంట, ప్రభాతవా



ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడములో విఫలమయిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 16 నెలలు పూర్తయినప్పటికీ హామీలను నిలబెట్టుకోలేక పోయిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చామని ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. చిన్న చిన్న కారణాలతో అనేక మంది రైతులకు సంబంధించిన రుణమాఫీ ఆపివేశారని అన్నారు. ఇన్ని నెలలు గడుస్తున్న రైతు భరోసా కు సంబంధించిన నియమావళి కూడా చెప్పలేని స్థితిలో కాంగ్రెస్ ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మిగిలి ఉన్న రైతులకు, సాంకేతిక సమస్యలతో ఆగిపోయిన రుణమాఫీని పూర్తిచేయాలని అన్నారు. అదేవిధంగా రైతు భరోసాకి సంబంధించిన విధి విధానాలు విడుదల చేయాలని మరియు పూర్తిస్థాయిలో డబ్బులు రైతుల అకౌంట్లో జమ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## కోట్ల రూపాయలతో సి సి రోడ్లు వేసివేల రూపాయలతో సైడ్లకు మట్టి మరిచారు

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులతో సి సి రోడ్లు నిర్మించి వేల రూపాయలతో సి సి రోడ్లకు రెండు వైపులా సైడ్లకు మట్టి పోయకుండా విడిచి పెట్టారు కాంట్రాక్టర్లు నూతనంగా మండలంలోని గ్రామాలలో వేసిన అన్ని గ్రామాల సి సి రోడ్లది ఇదే పరిస్థితి సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కాంట్రాక్టర్లు పట్టించుకున్న పపన పోవడంలేదు మండలంలోని కొన్ని గ్రామాల్లో మంజూరైనా సి సి రోడ్ల పనులు ప్రారంభించక నిలిచిపోయాయి ఇప్పటికైనా సంబంధిత మండల అభివృద్ధి అధికారి, ఆర్ అండ్ బి అధికారులు, పంచాయతీ సెక్రటరీ లు కాంట్రాక్టర్లు సి సి రోడ్ల సైడ్లకు మట్టిపోసేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

## స్థానిక అవసరాలకు ఇసుకను కేటాయించాలి

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.స్థానిక అవసరాల నిమిత్తం మానేరు నది నుండి ఇసుక అనుమతులు ఇవ్వాలని అలాగే పెంచిన వే బిల్లును తగ్గించాలని తంగళ్ళపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, మాజీ ఎంపీపీ పడగల మానస మాట్లాడుతూ గత కొంతకాలంగా తంగళ్ళపల్లి మండల ప్రజలకు స్థానిక గృహ నిర్మాణాల అవసరాలకు ఇసుక సరఫరా లేక గృహ నిర్మాణ దారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తంగళ్ళపల్లి మండల వాసులకు సిరిసిల్లలోని సాయి నగర్ నుండి ఇసుక అనుమతులు ఇవ్వడం వలన తక్కువ ధరలకు దొరికే ఇసుక మూడింతల అధిక ధరలకు వెచ్చించి కొనుక్కోవలసిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. ఇలా చేయడం వలన గృహ నిర్మాణాలు మండల వ్యాప్తంగా ఎక్కడికక్కడే నిలిచిపోయాయని దీనివలన భవన నిర్మాణ రంగంపై ఆధారపడిన కార్మికులు రోడ్డున పడాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. అలాగే 180 రూపాయలు ఉన్న వే బిల్లు డిడి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అమాంతం 480 పెంచడం జరిగిందని అన్నారు. గృహ అవసరాల నిమిత్తం ఉచిత ఇసుక సరఫరా చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి హామీ ఏమైందని ప్రశ్నించారు. అలాగే తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మానేరు నది నుండి ఇసుక అనుమతులు ఇస్తూ వారానికి రెండు సార్లు వేబిల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు వేణుగోపాలరావు, బండి దేవదాస్, విజయేందర్ రెడ్డి, మాట్ల మధు, వెంకటరమణారెడ్డి, జగన్, కందుకూరి రామ గౌడ్, జగత్, లింగం, నక్క కొమురయ్య, నవీన్ రెడ్డి, పవన్ రెడ్డి, కిష్టారెడ్డి, బాబు, అనిల్ గౌడ్, రమేష్, లక్ష్మణ్, అమర్ రావు, చందన్ రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## దేశవ్యాప్త కుల గణన కాంగ్రెస్ పార్టీ విజయం

వీర్నపల్లి ప్రభాత వార్త:



దేశంలో సామజిక అసమానతలు తొలగించబడాలంటే కుల గణన దేశ వ్యాప్తంగా చేపట్టాలని ఏ ఐ సి సి అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర సమయంలో తీసుకున్న నిర్ణయం తోనే తెలంగాణ రాష్ట్రంలో సి ఎం రేవంత్ రెడ్డి సారద్యంలో బి సి కుల గణన చేపట్టడం జరిగిందాని, ఇట్టి కుల గణనను అసెంబ్లీలో బిల్లు ఆమోదం తెలిపి కేంద్ర ప్రభుత్వనికి పంపి చట్టభద్దత కల్పించి షెడ్యూల్ 9 లో చేర్చలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందాని నాటి రాహుల్ గాంధీ ఆలోచన, సి ఎం రేవంత్ రెడ్డి బి సి కుల గణన చేయడంతో నేడు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వాం దేశవ్యాప్త కుల గణన చేపట్టాడాన్ని కాంగ్రెస్ పార్టీ విజయంగా భావిస్తు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం రోజు మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం, అంబేద్కర్ విగ్రహం వద్ద రాహుల్ గాంధీ, సి ఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, ఏ ఎం సి చైర్మన్ రాములు నాయక్, వైస్ చైర్మన్ లక్ష్మన్, డైరెక్టర్లు చంద్రమోళి, సంతోష్ నాయక్, జోగుల మంజుల కాంతయ్య, నక్క శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బొంగు తిరుపతి, మండల సేవాదళ్ అధ్యక్షులు లక్కం బాబు, పాటి దినకర్, భూక్యా సంతోష్ నాయక్, లెంకల రాజు, ప్రకాష్ నాయక్, కన్నం దేవరాజు, రవీందర్, జలందర్, భీంసింగ్ నాయక్, లచ్చిరాం, తదితరులు ఉన్నారు

## కనికరించని ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీ సభ్యులు

**పది సంవత్సరాల నుండి అద్దె ఇండ్లలో జీవనం,,కట్టుకోవడానికి స్థలం ఉన్న మంజూరు కానీ ఇందిరమ్మ ఇల్లు,,జాబితాల పేరుతో అవస్థలు పడుతున్న అర్హులు,,,అర్హులకు కలగ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు,**

,వీర్నపల్లి ప్రభాత వార్త:

మండలంలోని కంచర్ల గ్రామంలో గత పది సంవత్సరాలుగా ఉండడానికి ఇల్లు లేక కిరాయి ఇండ్లలో కాలం ఎల్లదిస్తున్నారు కంచర్ల గ్రామానికి చెందిన క్యారం జ్యాషి, క్యారం కమల, క్యారం కళావతి గత బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఎంత మంది నాయకులకు అర్జీలు పెట్టిన నాయకులు ప్రజాప్రతినిధుల చుట్టు తిరిగిన ఇదిగో ఇల్లు అదిగో ఇల్లు అన్నారే తప్ప ఏ అధికారి ఏ నాయకుడు ఇల్లు మంజూరు చేయలేదని తమగోడు ఎవ్వరు పట్టించుకోలేదని బాధితులు ఆవేదన వెక్తం చేశారు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు సర్వే చేయగ తమకు ఇప్పుడైనా ఇండ్లు వస్తాయని ఎంతో ఆశగా ఉన్నామని కానీ ఇప్పుడు కూడా ఇల్లు మంజూరు కాలేదని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీ మెంబర్లకు ఎన్ని సార్లు విన్నవించిన ఫలితం లేదని ఇల్లు కట్టు కోవడానికి స్థలం ఉన్న తమకు ఇల్లు రాలేదని తమకు రెండో జాబితాలో ఇల్లు వస్తుందని ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీ సభ్యులు అంటున్నారని మండల కేంద్రానికి వచ్చిన కలెక్టర్ ను కలిసి వినతిపత్రం ఇవ్వడానికి వెళుతున్న తమను కలెక్టర్ ను కలవకుండా ప్రజాప్రతినిధులు అడ్డుకున్నారని తెలియజేశారు అన్నిరకాలుగా అర్హత ఉన్న తమకు ఇండ్లు ఎందుకు మంజూరు కాలేదని అధికారులను ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తున్నారు ఉండటానికి ఇల్లు లేక అద్దె ఇండ్లలో తాము జీవనం సాగిస్తున్నట్టు గ్రామంలో అందరికి తెలుసునాని ఆవేదన వ్యక్తం చేశారు బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్రూం మంజూరు కాలేదు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో మొదటి జాబితాలో పేరు లేద అని ఇదేనా మహిళ సాధికారత అంటే అని కంచర్ల గ్రామ మహిళలు ఆంటున్నారు



# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

### సిపి గౌష్ ఆలం



**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు. అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుందన్నారు. ఈ చట్టం అమలులో వుండగా ఇతరులను గాయపరిచే విధంగా ఉండే వస్తువులు, మారణాయుధాలను ధరించి సంచరించకూడదు. రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే ఇతర స్థలాల్లో జనాన్ని సమీకరించకూడదు. జన సంచారం మరియు అనుమతి పత్రాలలో పేర్కొన్నబడిన ప్రాంతాలలో మ్యూజిక్ లు, పాటలు, ప్రసంగాలు, రణగొణ ధ్వనులు చేయవద్దని కోరారు. ఈ ఉత్తర్వులు ఈనెల 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ తెలిపారు.

---

# ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తా

**-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆలోచన అద్భుతం**
**-సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మనూ చౌదరి**





**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** సమస్యలు పరిష్కారం కావడంలేదని చింత పడవద్దని, ఇకనుంచి ప్రజల వద్దకే వచ్చి సమస్యలు తీరుస్తానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం బెజ్జంకి మండల కేంద్రంలో ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించగా, సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనో చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాలకే వెళ్లి సమస్యలు పరిష్కరించాలన్న ఉద్దేశంతోనే ఎమ్మెల్యే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు ఆయన వివరించారు. సమస్యలు చెప్పుకోవడానికి వెళ్లకుండా ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో సమస్యలను నమోదు చేస్తే మీ గ్రామానికి వచ్చి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. అభివృద్ధి పనులకు సంబంధించి అడిగిన తట్టుకోగానే నిధులు మంజూరు చేస్తున్నారని ఆయన కొనియాడారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం దోహదపడు తుందని ఆయన చెప్పారు. ప్రజా సమస్యలు వినడానికి వాటిని పరిష్కరించడానికి నేను సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. వారానికి మూడు రోజులు గ్రామాల్లో పర్యటిస్తే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనూ చౌదరి మాట్లా డుతూ ప్రజలకు చేరువ కావాలన్న ఆలోచన అద్భుతమని ఇందుకు అనుగుణంగా ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని చేపట్టిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను అభినందించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో భూ సమస్య కీలకంగా మారిందని ఆయన పేర్కొన్నారు. భూ సంపస్యలకు భూభారతి చట్టంతో పరిష్కారాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. భూభారతి చట్టంపై అవగాహన కల్పించామన్నారు భూ రికార్డుల సవరణ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యానికి ఆదరణ లభిస్తుందని అంతేకాకుండా ప్రజలు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని తినగలుగుతున్నారని, దీంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతాయని కలెక్టర్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి పదవ తేదీలోగా సాంక్షన్ ప్రొసీడింగ్స్ ఇస్తామని ఆయన చెప్పారు. ఎస్సీలకు అసైన్మెంట్ భూముల పంపిణీ కోసం ప్రతిపాదనలు పంపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు రత్నాకర్, రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ పోతరవేణి పోచయ్య ముదిరాజ్, పార్టీ నాయకులు బైరి సంతోష్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, జనగామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

---

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్‌కి శాలువాతో సన్మానం



**శంకరపట్నం, ప్రభాతవార్త:** మండలంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ రమేష్ బాబును శుక్రవారం తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ మోరే గణేష్ తహసిల్దార్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రైతులకి భూభారతిపై ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ హడా కమిటీ పార్లమెంట్ సభ్యులు మోరే ప్రభాకర్ సామాజిక కార్యకర్త మావునూరి గణేష్ గాజుల స్వామి డిప్యూటీ తాసిల్దార్ పార్థసారథి రికార్డ్ అసిస్టెంట్ తదితరులు ఉన్నారు.

---

## ఎల్ ఏండి ఎస్ఐగా క్రాంతి కుమార్



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల ఎల్ ఏం డి పోలీస్ స్టేషన్ ఎస్సై శిక్షణలో భాగంగా క్రాంతి కుమార్ నెలరోజులపాటు స్టేషన్ హౌస్ ఆఫీసర్గా విధులు నిర్వర్తించడానికి శుక్రవారం ఎసెచ్వోగా బాధ్యతలు స్వీకరిం చారు.

## ఎస్సేస్సిలో 588 మార్కులతో చిన్న ముల్కనూర్ విద్యార్థి



**చిగురుమామిడి, ప్రభాత వార్త :** చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామానికి చెందిన శీలం శ్రీహన్సిక అను విద్యార్థి మొన్నటి ఎస్సేస్సి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గాను 588 మార్కులు తెచ్చుకొని రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ర్యాంకు సాధించింది. తిమ్మాపూర్ లోని ఓ ప్రైవేట్ పాఠశాల లో పదవ తరగతి చదివిన శ్రీహన్సిక మాట్లాడుతూ తాను భవిష్యత్తులో ఇంకా కష్టపడి చదివి డాక్టర్ అయి పేదలకు ఉచిత వైద్యం చేయాలనేది తన లక్ష్యం అని అంటుంది. తనను చిన్నప్పటి నుండి ప్రోత్సహిస్తున్న తన తల్లిదండ్రుల సహకారాన్ని, ర్యాంకు రావడం లో పాఠశాల ఉపాధ్యాయుల అందించిన కృషి ఎన్నటికీ మరిచిపోలేనని హన్సిక హర్షం వ్యక్తం చేస్తుంది. భవిష్యత్తు లో మరిన్ని విజయాల్ని సాధించాలని కోరుకుందాం.

---

## సిపిఐ మండల కార్యదర్శిగా నాగెల్లి లక్ష్మారెడ్డి



**చిగురుమామిడి, ప్రభాత వార్త:** చిగురుమామిడి మండల కేంద్రం లో శుక్రవారం రోజున జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ చిగురుమామిడి మండల 19వ మహాసభలో చిగురుమామిడి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో కార్యదర్శిగా లంబాడిపల్లి గ్రామానికి చెందిన నాగెల్లి లక్ష్మారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. మండల సహాయ కార్యదర్శులుగా ఒగులాపూర్ గ్రామానికి చెందిన బూడిద సదాశివ, ముల్కనూర్ గ్రామానికి చెందిన పైడిపెల్లి వెంకటేష్, రేకొండ గ్రామానికి చెందిన చాడ శ్రీధర్ రెడ్డి లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నికునట్లు జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ప్రకటించారు. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మరోసారి మండల కార్యదర్శి పదవి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని, తన పదవి ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల సిపిఐ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చిగురుమామిడి మండలం లో సిపిఐ సత్తా చాటాలని ఎక్కువ సంఖ్య లో సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## విద్యుత్ భద్రతపై అవగాహన



**తిమ్మాపూర్, ప్రభాత వార్త :** మే 2 విద్యుత్ ప్రమాదాల నుంచి విలువైన ప్రాణాలను రక్షి ంచుకోవాలని, విద్యుత్ ప్రమాదాల నివారణకు సిబ్బంది, వినియోగదారులతో పాటు ప్రతి ఒక్కరూ భద్రత సూచనలు పాటించాలని అలుగునూర్ డి.ఈ.టి తిరుపతి (ఆపరేషన్స్) అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం అలుగునూర్ లో గల ఏడిఈ కార్యాల యంలో ఏర్పాటు చేసిన అవగాహన సమా వేశంలో డి.ఈ.టి తిరుపతి (ఆపరేషన్స్) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.ఈ.టి తిరుపతి మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం మే 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న విద్యుత్ భద్రత వారోత్సవాలను టీఎస్ ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలోనిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ భద్రత సూచనలు పాటించాలని, విద్యుత్ ప్రమాదాల నివారణకు గాను సేఫ్టీ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యుత్‌ను ఆదా చేయడంతో పాటు ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. ముఖ్యంగా రైతులకు సంబం ధించి ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే విద్యుత్ అధికారులను సంప్రదిం చాలని, వర్షాకాలంలో ఈదురు గాలులు, ప్రకృతి వైపరీత్యాల వలన తెగిపడిన విద్యుత్ తీగలు, విరిగి పడిన స్తంభాలతో జాగ్రత్తగా ఉండాలన్నారు. పంట పొలా ల్లో కరెంట్ వైర్లు తెగిపడినప్పుడు సంబంధిత విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకు రావాలన్నారు. నిరక్ష ్యం చేస్తే ప్రాణాలకు ముప్పువాటిల్లు తుందన్నారు. విద్యుత్ శాఖ అధికా రులు, సిబ్బందిఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వెంటనే అధికారుల దృష్టికి తీసుకొస్తే కొంత మేరకైనా నష్ట నివారణకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించే విధంగా అధికారులు, సిబ్బందితో కలిసి పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్క రించినారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.టి తిరుపతి, డి.ఈ ఉపేందర్, ఏడిఈటి శ్రీనివాస్, ఏడిఈ శ్రీనివాస్, ఏఈలు వీరాచారి, లక్ష్మణమూర్తి, విద్యుత్ శాఇంజనీర్లు, లైన్మెన్సు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్కల లో ఉచిత పశు వైద్య శిబిరం



**మానకొండూర్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండపలకల గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో 565 పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల ను వేయడం జరిగిందని డా .అర వింద్ రెడ్డి, డా .సుష్మిత తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విజయలక్ష్మి, మమత, సంధ్యా రాణి, కిరణ్ ,కనకయ్య ,పోచయ్య, రాజయ్య ,కొమురమ్మ ,మల్లయ్య ,వెంకటయ్య ,మరియ, రైతులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో అత్యుత్తమ మహిళా కళాశాలగా అల్ఫోర్స్

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



ఢిల్లీలోని ఆసియా టుడే మీడియా సంస్థ నిర్వహించిన "ప్రపంచ విద్యా సమ్మిట్ 2025" కార్యక్రమంలో, "తెలంగాణలో ఉత్తమ మహిళా డిగ్రీ కళాశాల"గా అల్ఫోర్స్ ను గుర్తించి, అవార్డుతో గౌరవించింది. ఏప్రిల్ 30, 2025న న్యూఢిల్లీలోని హోటల్ ది పార్క్ లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కేంద్ర జలశక్తి సహాయ మంత్రి భూషణ్ చౌదరి, భారత ప్రభుత్వం ఫిజీ కమిషన్ కౌన్సెలర్‌నీలేష్ కుమార్, ఢిల్లీ డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ లు హాజరయ్యారు. వారిచేతుల మీదుగా కరీంనగర్ అల్ఫోర్స్ కళాశాల కరెస్పాండెంట్ వూటుకూరి రవీందర్ రెడ్డి ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, కరీంనగర్ విద్యా రంగంలో అఖండ ప్రతిష్ఠను సంపాదించుకుంటూ, మరో గౌరవాన్ని తన ఖాతాలో వేసుకుందని తెలిపారు. తెలంగాణ తరపున తమ కళాశాల కు అవార్డు రావడం గర్వంగా ఉందని ప్రకటించారు. అల్ఫోర్స్ మహిళా కళాశాల ఇది కేవలం ఒక విద్యాసంస్థ కాదు, ఇది విద్యార్థినుల సర్వోత్తమ వికాసానికి వేదిక అని అన్నారు. గడచిన సంవత్సరాల్లో విద్య, నైపుణ్యం, శాస్త్రీయ దృష్టి, నైతిక విలువలు, ప్రాంగణ నియమాకాలు, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం, విద్యార్థి అధ్యపకుల నిష్పత్తి కళాశాల సాధించిన ప్రగతిని పరిగణలోకి తీసుకొని ఇవన్నీ విద్యార్థులకు అందించడంలో కళాశాల ముందంజలో ఉందన్నారు. ఏసియా టుడే మీడియా సంస్థ జాతీయ స్థాయిలో ఉత్తమ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల గా గుర్తించి అవార్డు ప్రకటించారని తెలిపారు. అనేక రాష్ట్రీయ, అంతర్రాష్ట్రీయ పురస్కారాలను అందుకుంటూ, ఈరోజు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తోందన్నారు. ఈ గుర్తింపు మరింత బాధ్యతను కలిగిస్తుందన్నారు. భవిష్యత్ లో మహిళా విద్యా వికాసానికి మరింత సమర్థంగా సేవలందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ విజయం సాధించడం పట్ల ప్రిన్సిపాల్, అధ్యాపకబృందం, విద్యార్థులు రవీందర్ రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సీతారాంపూర్ లోని ఐ.వి.వై పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపును శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించాలన్న ఉద్దేశంతో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఐవివై పాఠశాల సహకారంతో 40 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 30 రోజుల పాటు కంప్యూటర్ అప్లికేషన్స్ లో ఉచిత శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఇంకా ఎక్కువ మంది విద్యార్థులు వస్తే మరో బ్యాచిలో శిక్షణ ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో థియరీ, ప్రాక్టికల్స్ పై దృష్టిపెట్టి విజయవంతంగా కోచింగ్ పూర్తి చేయాలనీ సూచించారు. ఇప్పుడు నేర్చుకున్న నైపుణ్యం భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఐ.వి.వై స్కూల్ చైర్మన్ పసుల మహేష్, కో చైర్మన్ శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు.



# పహల్గాం ఘటన కేంద్ర ప్రభుత్వ వైఫల్యం

**ప్రధాని నరేంద్ర మోడీ,హోం మంత్రి అమిత్ షా బాధ్యత వహించాలి**

**సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**

చిగురుమామిడి, ప్రభాత వార్త:



నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసమే భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు నిర్వహిస్తుందని, వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని అమరజీవి ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్ లో శుక్రవారం రోజున సీపీఐ మండల 19వ మహాసభ అందె చిన్న స్వామి, గోలీ బాపు రెడ్డి, కయ్యం సుజాత అధ్యక్షతన జరిగినది. మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు గడుస్తున్న పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని, నరేంద్ర మోడీ పరిపాలనలో కార్పొరేట్ శక్తులకు పెట్టుబడి దారులకు మేలు కలిగించే విధానాలకు పాల్పడుతున్నాడని, నిరుద్యోగం పెరిగిపోయిందని, ఏటా కోటి ఉద్యోగాల మాట నీటి మూటలై నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతున్నాడని, నల్ల డబ్బు వెనక్కు తీసుకరాకపోగా బడా పెట్టుబడిదారులకు అనేక రాయితీలు కల్పిస్తూ పేదలకు అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. పహల్గాం లో ఉగ్రవాదుల దాడి జరగడం దురదృష్టకరమని, బిజెపి పరిపాలన వైఫల్యం కొట్టొచ్చు నట్టు కనబడిందని అందుకు నైతిక బాధ్యత నరేంద్ర మోడీ అమిత్ షాలు వహించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సిపిఐ సహకారంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు పరచాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి సర్కార్ పై ఉందని, సంక్షేమ పథకాల అమల్లో అర్హులైన పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇతర సంక్షేమ పథకాలు అందించాలని, పూర్తి స్థాయి లో రైతులకు రుణమాఫీ చేసి భూ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి చాడ వెంకటరెడ్డి హితవు పలికారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ మండలంలో సిపిఐ కి ఎంతో బలముందని, ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించి అనేక త్యాగాలు చేసిన పార్టీగా మంచి గుర్తింపు ఉందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయడంతో పాటు సర్పంచులుగా ఎంపీటీసీలుగా మండలంలో గెలిచి ప్రజల కోసం పనిచేయాలని వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ జెడ్పిటిసి అంది స్వామి, బోయిని అశోక్, గూడెం లక్ష్మి ,, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందే చిన్నస్వామి, చాడ శ్రీధర్ రెడ్డి, బోయిని సర్దార్ వల్లభాయ్ పటేల్, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, బూడిద సదాశివ, ముద్ర కోల రాజయ్య లతో పాటు కార్యదర్శిలు ప్రతినిధులు హాజరయ్యారు

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలో వివేకానంద మినీ స్టేడియంలో 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ క్రీడలను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో డి ఎ ఎస్ ఓ రవికుమార్, మాజీ లైబ్రరీ డైరెక్టర్ చెట్పల్లి సుధాకర్, మాజీ కౌన్సిలర్ చుక్క నవీన్, శరత్ రావు, చిట్ల మనోహర్, జంగిలి శశి, యం.ప్రశాంత్, హరి శంకర్, వెంకటేష్, వేణుగోపాల్ అబ్జర్వర్, కొప్పుల శర్మ, శ్రీరామ్, గౌతం వివిధ జిల్లాల సెక్రటరీ లు మరియు 470మంది క్రీడాకారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

# గోడ ప్రతులను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంగుల

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో ఈనెల11న సీతరామ భక్త హనుమాన్ సహిత దేవాలయంలో నూట ఎనిమిది సార్లు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని చేపట్టానున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో చాలీసా పారాయణ బృంద సభ్యుడు పెరుమాండ్ల కమల్ గౌడ్ ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష స్వాములు ఎమ్మెల్యేను కలిశారు. చాలీసా పారాయణ కార్యక్రమానికి రావలసిందిగా వారిని ఆహ్వానించారు. అనంతరం హనుమాన్ మాలధారణ స్వామి పెరుమాండ్ల కమల్ గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన పారాయణానికి సంబంధించిన గోడప్రతులను ఎమ్మెల్యే గంగుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# తాడికల్‌లో శుక్రవారం ఐసిడిఎస్ సభ

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండలంలో తాడికల్ గ్రామంలో శుక్రవారం ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీల పౌష్టికాహారం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ శ్రీమతి హాజరై మాట్లాడారు అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమాలు జరుగుతాయని, గర్భవతిగా నిర్ధారణ అయినప్పటి నుంచి బిడ్డపుట్టి రెండు సంవత్సరాలు నిండే వరకు వేయి రోజుల పాటు పిల్లలకు మంచి పౌష్టికాహారం, సంరక్షణ పట్ల గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలి మూడు నుంచి ఆరు సంవత్సరములు లోపు ఉన్న పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని సూచించారు. గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ హెల్త్ సూపర్వైజర్ అనిల్ ఏఎన్ఎంలు అంగన్వాడి టీచర్స్ పుణ్యవతి శిరీష, ఆశా వర్కర్లు తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

## అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ ధరూర్ ఐకేపి సెంటర్ ను శుక్రవారం ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ళ లో వేగం పెంచాలని నిర్వాహకులకు సూచించారు జగిత్యాల అర్బన్ ధాన్యం వివరాలు ట్యాబ్ లో నమోదు చేయాలని తగినంత తేమ వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు ఈ కార్యక్రమం లో ఎపి ఎం గంగాధర్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## దేశావ్యాప్తంగా రాక్షస పాలన నడుస్తుంది..

**అపరేషన్ కగార్ పేరుతో 350మందికి పైగా మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేసారు..**

**ఎన్‌కౌంటర్‌లు ఆపి, శాంతి చర్చలు జరపాలని కేంద్రానికి లేఖ రాసిన కేంద్రం అంగీకరించడం లేదు..**

**టిపిసిసి ఎస్సి డిపార్ట్‌మెంట్ నేత సంపత్..**

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌లపై ప్రశ్నించిన వారిపై అర్బన్ నక్సలైట్లుగా ఉప చట్టం కేసులు పెట్టడం సరైంది కాదని, అపరేషన్ కగార్ పేరుతో ఇప్పటికే 350 మంది మావోయిస్టు నక్సల్స్‌ను ఎన్‌కౌంటర్‌లో హంతం చేసారని, ప్రభుత్వ ప్రదాన సలహాదారులు కేశవరావు ఎన్‌కౌంటర్‌లు ఆపాలని, శాంతి చర్చలు జరపాలని కేంద్రానికి లేఖ పంపిన అంగీకరించడం లేదని రాష్ట్ర టిపిసిసి ఎస్సి అట్రాసిటీ డిపార్ట్‌మెంట్ ఇంచార్జి తిప్పారపు సంపత్ కేంద్ర ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాలలో చత్తీస్‌ఘడ్, ఒరిస్సా, మహారాష్ట్ర, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దుల్లో అపరేషన్ కగార్ పేరుతో ఇప్పటికే ఎంతోమందిని ఎన్‌కౌంటర్ చేసారని, అందులో చాలామంది కోల్పోయారని అన్నారు. గిరిజనులు, చెంబులు, గొండులు, దళితులు ఆయా సామాజిక వర్గాలకు కనీసం కూడు, గూడు, గుడ్డ సౌకర్యాలు కల్పించడవల్సిన బాధ్యత కేంద్రానికి ఉన్న, దానిని మరిచి అగ్రవర్ణాల కులాలకు, కార్పోరేట్ కంపెనీలకు అడవిని అప్పగించి పెట్టాలనే ప్రదాన లక్ష్యంతో మోడి, అమిత్‌షా ఆడుతున్న నాటకంలో మావోయిస్టులు బలైపోతున్నారన్నారు. మావోయిస్టులను నిర్మూలించాలంటూ ప్రాణాలు తీయం కాదని, ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, స్పష్టంగా తెలియజేస్తున్నామన్నారు. మీ ఆర్ఎస్ఎస్ దేశంలో నాలుగు సార్లు 1947, 1948, 1975 నుండి 1977 వరకు, 1992 నిషేదించబడింది. అప్పుడు మీ ఆర్ఎస్ఎస్ వారిని ఎవరిని ఎందుకు ఎన్‌కౌంటర్ చేయలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మావోయిస్టులను సరండర్ చేపించాలే కానీ, కాల్చి చంపడం సరికాదన్నారు. మనుషుల ప్రాణాలు చాలా విలువైనవని వెలకట్టలేనివని, మావోయిస్టులు గత నెల నుండి శాంతి చర్చలు జరుపుదామని కాల్పులు విరమించాలని లేఖలు రాసిన దానికి కేంద్ర ప్రభుత్వం స్పందించడంలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరితో మావోయిస్టుల ప్రాణాలు తీస్తున్నారన్నారు. మా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కాల్పులు విరమన చేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేశవరావు, జానారెడ్డిలు చర్చలు జరిపి ఇప్పటికే కేంద్రానికి లేఖ రాయడం జరిగిందన్నారు. మోడి, అమిత్‌షా రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉంటే మావోయిస్టులతో చర్చలు జరపి, కాల్పుల విరమణ చేయాలని తిప్పారపు సంపత్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ జీడి రవితేజ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చల్లూరి రాహుల్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సంపంగి అరుణ్, సాయిలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటి సమావేశంలో జనాభా లెక్కలతో పాటే కులగణనను నిర్వహించాలని తీర్మనించడంతో భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ అధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ నాయకత్వంలో భారత ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా దేశ ప్రజలు, బిసి, ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఎదురుచూస్తున్న కులగణనను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో చేపట్టేందుకు కేంద్రం ముందడుగు వేసిందని, ఇది దేశ ప్రజల కోసం, ప్రత్యేకంగా అణగారిన వర్గాల అభివృద్ధి దిశగా చాలా శుభ పరిణామం అని పేర్కొన్నారు. కుల గణనతో దేశవ్యాప్తంగా బిసి, ఎస్సీ, ఎస్టీ వర్గాల స్థితిగతులపై స్పష్టమైన అవగాహన కలుగుతుందని, తద్వారా ప్రభుత్వ పథకాలు మరింత సమర్థవంతంగా అమలవుతాయని భావిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నర్సింహచారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, గంగిపెల్లి స్వామి కుమార్, పసికంటి వెంకటేశం, చిలుముల రమేశ్, కొండం శ్రీనివాస్ రెడ్డి, బూత్ అధ్యక్షులు కల్యాణం, అనిల్ కుమార్, మెరుపుల గంగాధర్ గౌడ్, సారంపల్లి రాజు, గంగాధర్ చారి, మోడీ, నిఖిల్, నవీన్, రజినీకాంత్, సాయికుమార్, ప్రశాంత్, అనిల్, దూస శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కమలాపూర్ లో ప్రధాని మోడీకి పాలాభిషేకం

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కేంద్ర ప్రభుత్వం జనగణనలో కుల గణనను చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నేతల పిలుపు మేరకు కమలాపూర్ మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ.... కుల గణన నిర్ణయం దేశ ప్రజల కోసం, ప్రత్యేకంగా అణగారిన వర్గాల అభివృద్ధి దిశగా చాలా శుభ పరిణామం అని పేర్కొన్నారు. కుల గణనతో దేశవ్యాప్తంగా బిసి, ఎస్సీ, ఎస్టీ వర్గాల స్థితిగతులపై స్పష్టమైన అవగాహన కలుగుతుందని, తద్వారా ప్రభుత్వ పథకాలు మరింత సమర్థవంతంగా అమలవుతాయని భావిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు బండి కోటేశ్వర్, తుమ్మ శోభన్ బాబు, కనుకుంట్ల అరవింద్, భూపతి ప్రవీణ్, బుర్ర కుమారస్వామి, పుల్ల అద్భుత రావు, పుస్కూరి అరవింద్, ఇనుగాల రత్నాకర్, మహంకాళి రమేష్, వరికోలు రాజేందర్, చేరిపెల్లి రతన్ కుమార్, మహేందర్, అకినపెల్లి రవీందర్, పబ్బు సుభాష్, శనిగరపు సంపత్, పుల్ల సంజీవ్, గుర్రం సురేష్, ఆనందం, రత్నం, మొగిలి, చిట్టి, సుందరయ్య, మేడిపల్లి రాజు, బుర్ర కుమారస్వామి, బుర్ర కరుణాకర్, రావుల ఆకాష్, దేషిని రజనీకాంత్, నాసాన్ రాజు, నడ్డునూరి ప్రసాద్, సముద్రాల మొగిలి, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

కులగణన చేపట్టడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, కొలకాని రాజు, జీడి మల్లేష్ లు మాట్లాడుతూ.... దేశవ్యాప్తంగా కులగణన అంటే జనాభా లెక్కల సమయంలో ప్రజల కులాల వారిగా సమాచారాన్ని సేకరించడం అని, దేశంలోని వివిధ కులాల సమూహాల పంపిణీ, సామాజిక, ఆర్థిక స్థితిగతులను తెలుసుకుని ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మోతె స్వామి, ఇటుకాల స్వరూప, కేశ స్వరూప, గంగాభవాని, కైలాసకొటి గణేష్, యగ్గని చందు, రాజేష్ ఠాకూర్, రాకేష్ ఠాకూర్, మోడం రాజు, ముకుందా సుధాకర్, అప్పాల రవిందర్, కురిమిల్ల అశోక్, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## 5శాతం రిబేట్‌లలో జమ్మికుంట మున్సిపాలిటీ మొదటి స్థానం..

**మూడు కోట్ల నిధులకు ప్రొసిడింగ్ అందజేత..**

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానం సాదించినందుకు గాను మున్సిపల్ సెక్రటరీ టి కె శ్రీదేవి, మూడు కోట్ల నిదుల ప్రొసిడింగ్ అందజేసారు. ఈ సందర్బంగా మున్సిపల్ సెక్రటరీ శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో ఆస్తి పన్ను వసూళ్లలో 2024-25 100శాతం, 2025-26లో 151 మున్సిపాలిటీలలో 55.05 శాతంతో



పన్నులు వసూలు చేసి మొదటి స్థానం సాదించినందుకు గాను, జమ్మికుంట మున్సిపాలిటీకి అరుదైన గౌరవం దక్కిందన్నారు. పట్టణ అభివృద్ధికై మూడు కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రొసిడింగ్ మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్‌కు అందజేసినట్లు తెలిపారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం సైతం మార్చి నెలకు ముందుగానే పన్ను వసూళ్లు పూర్తి చేయలని కమీషనర్ మహ్మద్ అయాజ్‌ను, సిబ్బందిని ఆధేశించారు. పన్ను వసూళ్లలో కష్టించి పనిచేసిన మున్సిపల్ సిబ్బందిని మున్సిపల్ సెక్రటరీ శ్రీదేవి అభినందించారు. ఈ సందర్బంగా మహ్మద్ అయాజ్ మాట్లాడుతూ మూడు కోట్ల నిధులు పట్టణంలోని జంక్షన్‌లతో పాటు మున్సిపల్ ఆదాయం సమకూర్చే వాటికి ఖర్చు చేయాలని మున్సిపల్ సెక్రటరీ శ్రీదేవి ఆధేశించినట్లు తెలిపారు. అనంతరం మున్సిపల్ సెక్రటరీ శ్రీదేవికి మున్సిపల్ అధికారులు మొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఆర్ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, మహేష్, మొగిలయ్య, ఉస్మాన్ పాషా, ముషం కుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మృతి చెందిన రైతు కుటుంబానికి గొర్రెల పంపిణీ

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన గిరబోయిన బిక్షపతి అనే కౌలు రైతు అప్పుల బాధతో 17.5.2016న ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భూమిని కౌలు తీసుకొని పత్తి పంటల సాగు చేసి పంట దిగుబడి రాకపోవడం వలన 4 లక్షల వరకు అప్పులు అయి, తెచ్చిన అప్పు తీర్చే మార్గం లేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి కూతురు, కొడుకు ఉన్నారు. అట్టి కుటుంబాన్ని రైతు స్వరాజ్య వేదిక నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూరల్ డెవలప్‌మెంట్ సర్వీసు సొసైటీ వారికి తెలియజేయగా ఆ సంస్థ ద్వారా రూ. 40,000 లు ఆర్థిక సహాయంతో గొర్రెలు కొని ఇతని కుటుంబానికి అందజేశారు. రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు బి. కొండల్ రెడ్డి, ముక్క ఐలయ్య, జిల్లా కమిటి సభ్యులు కన్నూరి సదానందం, రాచపల్లి సమ్మయ్య, ఇంజం చైతన్య సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివ రెడ్డి, యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గేటి కుమారస్వామి, అంబాల రాజు, మ్యాకమల్ల అశోక్, మంగ అశోక్, రామిడి సూర్య తేజరెడ్డిలు పాల్గొన్నారు.



# రామగుండంలో గాడి తప్పిన పాలన

**రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి**

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండంలో పరిపాలన గాడి తప్పిందని, మళ్ళీ జాఫర్ జమానా కానవస్తుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీ నేతలు ప్రభుత్వ అధికారులను బెదిరించడం విడ్డూరంగా ఉందన్నారు. రామగుండంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులే ప్రభుత్వ అధికారులను బెదిరింపులకు గురిచేస్తూ ఇక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేస్తున్నారని, మీడియాకు కూడా రక్షణ కరువైందని అన్నారు. ఇటీవల అంతర్గాం మండల తహసీల్దార్ మీద కాంగ్రెస్ నాయకుడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి పంపించారని, ఇప్పుడు ఒక ప్రైవేట్ ఆసుపత్రి తనిఖీకి వచ్చిన డిఎంఅండ హెచ్ఓ అధికారిని కాంగ్రెస్ నాయకుడు బెదిరించడం సరైంది కాదన్నారు. గత 5 సంవత్సరాల కాలంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వైద్యులకు తాము అండగా నిలిచామని గుర్తు చేశారు. గతంలో పిల్లల వైద్యులు దాడి చేయించి ఇక్కడ నుంచి వెళ్లగొట్టిన చరిత్ర ఉన్న రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే అయిన తర్వాత మెడికల్ హబ్ అంటూ, డాక్టర్లకు అండగా ఉంటానని మాట్లాడటం దెయ్యాలు వేదాల వల్లించడంలా ఉందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తర్వాత కాలుష్యానికి నిలయంగా ఉన్న రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సింగరేణి ద్వారా మెడికల్ కళాశాల ఏర్పాటు చేయించిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. ఈ మెడికల్ కళాశాల ద్వారా వేల మంది పేదలు నిత్యం ఉచితంగా వైద్యం పొందుతున్నారని అన్నారు. ఇప్పటికైనా రామగుండం ఎమ్మెల్యే పాలనపై దృష్టి సారించాలని, అధికారులను బెదిరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రామగుండం మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, నాయకులు, మాజీ కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి, గాధం విజయ, నడిపల్లి మురళీధర్ రావు, ముద్దసాని సంధ్యారెడ్డి రెడ్డి, నూతి తిరుపతి, పిల్లి రమేష్, జక్కుల తిరుపతి, సట్టు శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావణ్, గుర్రం పద్మ, రత్నాకర్, కిరణ్ జీ, నీరటి శ్రీనివాస్, దొమ్మేటి వాసు, కర్రె ఓదేలు, ఆవునూరి వెంకటేష్ తదితరులున్నారు.

# మమత ఆసుపత్రి యాజమాన్యంను వెంటనే అరెస్ట్ చేయాలి

**ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు మంథని మాదిగ**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని అన్నప్రసన్న కుమారిని బెదిరింపులకు గురి చేసిన గోదావరిఖనిలోని శ్రీ మమత ఆసుపత్రి యాజమాన్యంను వెంటనే అరెస్ట్ చేయాలని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు మంథని మాదిగ, ఎంఆర్‌పిఎస్ పెద్దపల్లి మండల ఇన్‌ఛార్జి అంబాల నరేష్ మాదిగ, పెద్దపల్లి టౌన్ ప్రెసిడెంట్ పెర్క సాగర్ మాదిగ ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. శ్రీ మమత ఆసుపత్రిలో లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ మిషన్‌ను ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడిపిస్తున్నారని కలెక్టర్ ఆదేశాలతో తనిఖీ చేయడానికి వచ్చిన జిల్లా వైద్యాధికారిని అన్న ప్రసన్న కుమారిని ఆసుపత్రి యాజమాన్యం స్కానింగ్ సెంటర్‌కు తాళం వేసి ఎవరి అనుమతి తీసుకొని వచ్చి తనిఖీ చేస్తున్నావంటూ బెదిరిస్తూ సీజ్ చేయకుండా తాళం వేసి ఆమెను భయభ్రాంతులకు గురి చేశారని, ఈ క్రమంలో తాళం పగులగొట్టి చట్ట వ్యతిరేకంగా లింగనిర్ధారణ చేస్తున్న ఆసుపత్రి చీకటి బాగోతం బయటపెట్టి స్కానింగ్ సెంటర్‌ను సీజ్ చేసి పంచనామా నివేదికను ప్రభుత్వానికి పంపిస్తున్న తరుణంలో ఐఎంఎకు చెందిన డాక్టర్, మరో ముగ్గురు వైద్యులు, ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడనని చెప్పుకుంటూ తిరిగే రాజకీయ నేత, మమత ఆసుపత్రి యాజమాన్యం కలిసి డిఎంహెచ్ఓపై దాడికి పాల్పడ్డారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చేపట్టే నిరసన కార్యక్రమాలకు పూర్తి బాధ్యత వహించాలని అన్నారు.

# విద్యార్థులు ఓటమి నుంచి పాఠాలను నేర్చుకుని ఎదగాలి

**ములుగు జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ రాహుల్ కిషన్ జాదవ్**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

విద్యార్థులు ఓటమి నుంచి పాటలను నేర్చుకుని గెలుపుకు బాటలు వేసుకోవాలని ములుగు జిల్లా ఫారెస్ట్ అధికారి రాహుల్ జాదవ్ ఐ ఎఫ్ ఎస్ పేర్కొన్నారు. మండలంలోని విజయ ఫోటో ఫామ్ లో శుక్రవారం శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ములుగు డిస్ట్రిక్ ఫారెస్ట్ ఆఫీసర్ రాహుల్ కిషన్ జాదవ్ ఐఎఫ్ఎస్ మాట్లాడుతూ ఓటమి ఎందరో మేధావులు గొప్ప గొప్పవారు ఓటమి కి గల కారణాలను అన్వేషించుకుని ఆ తర్వాత విజయం సాధించారని అన్నారు. విద్యార్థులు ఫెయిల్ అయినప్పుడు డిప్రెషన్ లోకి వెళ్లకుండా ఏ సబ్జెక్టులో ఏ చాప్టర్లో సరిగా చదవలేదో వాటిని ప్రణాళిక బద్ధంగా చదివి విజయం సాధించాలని సూచించారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రకాల స్కిల్స్ పెంపొందించడానికి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. డైరెక్టర్ రేకులపల్లి సుమ్మ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులు ఎక్కువ మంది ఉన్నారని తమ కలలు సాకారం చేసుకోవడానికి తగినట్లు పట్టుదలతో కృషి చేయాలని పేర్కొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అంద




జేశారు. విద్యార్థులు జోరుగా హుషారుగా నృత్యాలు చేస్తూ ఆట పాటలతో నానా హంగామా చేసి వార్షికోత్సవ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు నిర్వహించిన పాలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

దేశ వ్యాప్తంగా జనగణనతోపాటే కులగణనను చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హనుమంతు గౌడ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటే కులగణనను చేపట్టాలని ప్రధాని మోడీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుందని అన్నారు. పారదర్శకతతో దేశవ్యాప్తంగా కులగణన చేయడం ద్వారా రాజకీయ ప్రయోజనాలకంటే సామాజిక అభివృద్ధికే పెద్దపీట వేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు వారి స్వార్థ రాజకీయ కారణాలతో కులాల లెక్కలు తీశాయని, ఇలాంటి వాటితో సమాజంలో చాలా సందేహాలు ఉంటాయన్నారు. కానీ మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో సామాజిక ఐక్యత దెబ్బ తినకుండా ఉండాలన్న లక్ష్యమే ధ్యేయ ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోమల మహేష్, జక్కుల నరహరి, మచ్చ విశ్వాస్, బిజెపి మండల అధ్యక్షులు కోడూరు రమేష్, గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్ కుమార్, బోడకుంట సుభాష్, నాయకులు తోట కుమార స్వామి, పల్లికొండ నర్సింగ్, తడగొండ నరసయ్య, అందె రాజకుమార్ చారి, బుంగ మహేష్, శివ రామకృష్ణ, ఇరుగురాల శివకుమార్, కాదాసి శంకర్, మామిడి వీరేశం, దండు పవన్, ప్రవీణ్, పద్మ, అపర్ణ, సుద్దాల సాయి వరణ్, ముబ్బు శివ, అయిత పవన్, శివకుమార్, తోకల రాజు, కన్నూరి రజినీకర్, జాతర్ల చంద్రయ్య, గద్దల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త

# తైక్వాండో వేసవి క్రీడా శిక్షణ శిబిరంప్రారంభం

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలో శుక్రవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన, క్రీడా శాఖ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో తైక్వాండో వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని తెలుకుంట గ్రామ కార్యదర్శి గాదం సతీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యదర్శి సతీష్ మాట్లాడుతూ తైక్వాండో విద్యను నేర్చుకోవడం వలన శారీరకంగా, మానసికంగా ఎంతో దృఢంగా తయారవుతారు. నేటి కాలంలో ఆడపిల్లల మీద జరుగుతున్న అత్యాచారాలను ఎదురుకోవడానికి తైక్వాండో క్రీడ ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతే కాకుండా తైక్వాండో క్రీడ సర్టిఫికెట్ ద్వారా ఉన్నత చదువులకు, ప్రభుత్వ రంగ ఉద్యోగాలలో 2!! రిజర్వేషన్ పొందవచ్చునని అన్నారు. అలాగే ఈ యొక్క వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని మా తెలుకుంట గ్రామంలో నిర్వహిస్తున్నందుకు జిల్లా యువజన, క్రీడాశాఖ పెద్దపల్లి వారి కి ధన్యవాదాలు తెలుపుకుంటూ తైక్వాండో కోచ్ నేవూరి సతీష్ కుమార్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గొట్టం హనుమంత రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. రవీందర్, సింగిల్ విండో డైరెక్టర్ తీగల కనకయ్య, పి. ఈ. టి రమేష్, పోడేటి సతీష్, విద్యార్థిని, విద్యార్థులు, తలిదండ్రులు పాల్గొన్నారు.

# సన్న వడ్లను త్వరగా కాంట వేయించాలి

**-మాజీ జెడ్పిటిసి వంగల**

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త:

మండలంలోని ఆయా గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై



15 రోజులు గడిచినప్పటికీ సన్న వడ్లు మాత్రం ఇంకా తూకం వేయడం లేదని అధికారులు ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి సన్న వడ్లు కాంటాలు ప్రారంభం అయ్యే విధంగా చూడాలని కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి శుక్రవారం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి సందర్శించి కాంటాలు జరుగుతున్నాయా లేదా అని రైతుల ను అడిగి తెలుసుకున్నారు. సన్న వడ్లకు ఇంకా కాంటాలు ప్రారంభించలేదని రైతులు తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వమే యాసంగిలో సైతం సన్నవడ్లు సాగు చేస్తే బోనస్ ఇస్తామని ప్రకటించడంతో రైతులు పెద్ద మొత్తంలో సన్నవడ్లు సాగు చేశారని పంట దిగుబడి కూడా బాగానే వచ్చిందన్నారు. గత వారం రోజులుగా వాతావరణం లో మార్పులు ఈదురుగాడుపులతో వర్షాలు పడే సూచనలు కనిపిస్తున్నాయని ఆయన అన్నారు ఇప్పటికైనా పెద్దపెల్లి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి త్వరితగతిన కొనుగోలు వేగవంతం చేసే విధంగా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదేపు రాజు, కర్ణాకర్ ఇబ్రహీం, కుమార్ ,రమేష్, మల్లయ్య రైతులు తదితరులు ఉన్నారు.

## పలు రూరల్ గ్రామాలలో విద్యుత్ అంతరాయం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ సబ్‌స్టేషన్ 33/11 కెవిలో బే ఎక్స్టెన్షన్ పనులు 11 కెవి లైన్స్ మెయింటెనెన్స్ ఉన్నందువలన లక్ష్మీపూర్ సబ్ స్టేషన్ పరిది లోని లక్ష్మీపూర్ జాబితపూర్ ధర్మారం తిమ్మాపూర్ గ్రామా ల్లో శనివారం రోజున ఉదయం 07.00 గంటల నుండి 10.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును కావున వినియోగ దారులు సహకరించగలరని బి సుందర్ ఎ ఎ ఇ ఓ పి పొలస ఓ ప్రకటనలో తెలి పారు

# .. కమిషనరేట్ పరిధిలో నీట్ (యూజీ) పరీక్ష నేపథ్యంలో ఆంక్షలు.

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 4న నిర్వహించనున్న నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్ (యూజీ)) పరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, కీలక ఆదేశాలు జారీ చేశారు. కరీంనగర్ పట్టణం, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి , ఎల్ఎండి కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలోని పరీక్షా కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలను కాపాడేందుకు ఈ చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు పోలీస్ కమిషనర్ తనకున్న అధికారాలతో సి.ఆర్.పి.సి సెక్షన్ 144 (ప్రస్తుతం బిఎన్ఎస్ఎస్ లోని సెక్షన్ 163) ప్రకారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, రాస్తారోకోలు, హర్తాళ్లకు అనుమతి లేదు. ఒకవేళ నిర్వహించాలనుకుంటే సంబంధిత అధికారుల నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ఉత్తర్వులు మే 3వ తేదీ అర్ధరాత్రి నుండి మే 4వ తేదీ అర్ధరాత్రి వరకు అమలులో ఉంటాయి. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధించబడింది. అయితే, బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది , అంతిమయాత్రలకు ఈ ఆంక్షల నుండి మినహాయింపు ఉంటుంది. ఈ ఉత్తర్వులను ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. ఈ ఉత్తర్వుల నుండి మినహాయింపు పొందిన వారు: .. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు మరియు సిబ్బంది. .. విధుల్లో ఉన్న సైనిక సిబ్బంది. .. విధుల్లో ఉన్న హోంగార్డ్స్. .. నిజమైన అంతిమయాత్రలు. .. సమర్థ అధికారం ద్వారా ప్రత్యేక అనుమతి పొందిన వ్యక్తులు లేదా సమూహాలు. .. పరీక్షలు రాస్తున్న విద్యార్థులు. .. వైద్య , అత్యవసర సేవలు. పరీక్షను ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రజలు సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

## బొమ్మనపల్లిలో ఐకేపీ కేంద్రానికి భూమి కేటాయించండి

### మంత్రి పొన్నంకు అఖిలపక్షం వినతి

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లిలో ధాన్యం కొనుగోలు ఐకేపీ కేంద్రానికి ప్రభుత్వ భూమి కేటాయించాలని అఖిలపక్ష నేతలు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మంగళవారం రోజున చిగురుమామిడిలో కలిశారు. సర్వే నంబర్ 685లో గల ప్రభుత్వ భూమిని ఐకేపీ సెంటర్ కు కేటాయించాలని కోరుతూ మంత్రికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, చిగురుమామిడి ఎమ్మార్వోలను కలిసి కూడా సమస్యను వివరిస్తూ వినతిపత్రాన్ని సమర్పించారు. గతంలో 2023లో అప్పటి శాసనసభ్యులు వి సతీష్ కుమార్ సిఫారసు చేసిన విషయం, అలాగే ఇటీవల మార్చి 28వ తేదీన హైదరాబాద్‌లో మంత్రిని కలిసి మళ్లీ గుర్తు చేసిన విషయాలను కూడా నేతలు ప్రస్తావించారు. ఈ విషయంపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ, భూమి కేటాయించేందుకు కలెక్టర్ తో చర్చించి తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాచమల్ల రమణయ్య, చట్ల మొగిలి, మడమడకల రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి ఆదర్శ్, కొంకట బిక్షపతి, మామిడి వెంకటయ్య, రైతు సంఘం అధ్యక్షుడు కత్తుల రమేష్ యాదవ్, మాజీ ఎంపిటిసి మిట్టపల్లి మల్లేశం, బీజేపీ నాయకులు కంది శంకర్, పెంద్యాల సదానందం, చట్ల నాగయ్య, తాళ్ల రాజయ్య, అంజయ్య, ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, ముత్యాల కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాడికల్ లో శుక్రవారం ఐసిడిఎస్ సభ

శంకరపట్నం, ప్రభాతవార్త:

మండలంలో తాడికల్ గ్రామంలో శుక్రవారం ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీల పౌష్టికాహారం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ శ్రీమతి హాజరై మాట్లాడారు అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమాలు జరుగుతాయని, గర్భవతిగా నిర్ధారణ అయినప్పటి నుంచి బిడ్డపుట్టి రెండు సంవత్సరాలు నిండే వరకు వేయి రోజుల పాటు పిల్లలకు మంచి పౌష్టికాహారం, సంరక్షణ పట్ల గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలి మూడు నుంచి ఆరు సంవత్సరములు లోపు ఉన్న పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని సూచించారు. గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేత ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ హెల్త్ సూపర్వైజర్ అనిల్ ఏఎన్ఎంలు అంగన్వాడి టీచర్స్ పుణ్యవతి శిరీష, ఆశా వర్కర్లు తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు



## పోలీస్ రవీందర్ రెడ్డి స్మారకార్థం గడ్డి కట్టల వితరణ

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలోని గోవులకు చొప్పదండి పట్టణానికి చెందిన గుర్రం రవీందర్ రెడ్డి అలియాస్ పోలీసు రవీందర్ రెడ్డి స్మారకార్థం గడ్డి కట్టలను వితరణగా అందజేశారు ఈ మేరకు ఆయన సతీమణి గుర్రం లత గడ్డి కట్టలను జ్ఞాన సరస్వతి ఆలయంలోని గోవులకు శుక్రవారం అందజేశారు 100 కట్ట లు అందజేసి భక్తిని చాటుకున్నారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి వారికి వారి కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలను అందజేశారు గోమాతకు పశుగ్రాసాన్ని అందిస్తే ఎంతో పుణ్యం దక్కుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో గుర్రం మల్లారెడ్డి జయప్రద, కొమ్మన వేణిశ్రీనివాస్ మంగళపల్లి మల్లయ్య గోమాత సంరక్షకులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ తో భరోసా

### మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాసరెడ్డి

గంగాధర..ప్రభాత వార్త:



గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 72 మంది లబ్ధిదారులకు 21 లక్షల 16 వేల 500 విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్ రజిత శ్రీనివాస్ రెడ్డి అనారోగ్యంతో, ప్రమాదాలతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకునే పేద, మధ్యతరగతి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని. గంగాధర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు శుక్రవారం గంగాధర మండలం మధురానగర్ లోని ప్రజా కార్యాలయంలో లబ్ధిదారులకు ఏఎంసీ చైర్మన్ చెక్కులను పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ తో తమను ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, రామిడి రాజిరెడ్డి, గరికంటి కరుణాకర్ ,సత్తు కనుకయ్య, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, కోల ప్రభాకర్, దోమకొండ మహేష్, ముద్దం నగేష్, కర్ర బాపురెడ్డి, మంత్రి మహేందర్, వేముల అంజి పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## గడ్డి కట్టలు వితరణ

చొప్పదండి ప్రభాత వార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ఉన్న గోవులకు గడ్డి కట్టలను వితరణగా అందజేసి భక్తిని చాటుకున్నారు ఈ మేరకు జూలపల్లి మండల పరిధి లోని నాగులపల్లి గ్రామానికి చెందిన గండు రాజేశ్వరి ఓదెలు దంపతులు ట్రాక్టర్ గడ్డి కట్టలను జ్ఞాన సరస్వతి ఆలయంలో అందజేశారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి మాట్లాడుతూ తమ జ్ఞాన సరస్వతి ఆలయ ఆధీనంలో 8 గోవులు ఉన్నాయని మరికొంతమంది భక్తులు రైతులు గడ్డి కట్టలను చొప్ప కట్టలను వితరణగా అందజేసి భక్తిని చాటుకోవాలని కోరారు ఈ సందర్భంగా గడ్డి కట్టలు వితరణగా అందజేసిన దంపతులకు ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు

## సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్

రామడుగు-ప్రభాతవార్త:



మండలంలోని పలువురు సీఎంఆర్ లబ్ధిదారులకు మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు జవాజి హరీష్ చెక్కులను పంపిణీ చేశారు ఈ మేరకుశుక్రవారం వివిధ అనారోగ్యం కారణాలతో 72 మందికి సీఎంఆర్ కోసం దరఖాస్తు చేసుకోగా రూపాయలు 17 లక్షల 72,000 విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు సందర్భంగా ఆయనమాట్లాడుతూ. సి ఎం ఆర్ ఎఫ్ పేదలకు వరమని అన్నారు పేదల, ఆరోగ్యానికి చర్యలు తీసుకుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనుపురం పర్శంగౌడ్ చంద్రశేఖర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు కర్ణ శీను మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ గ్రామ శాఖల అధ్యక్షులు రవీందర్ బాపరాజు లక్షీ ్మనారాయణ పోచయ్య సంజీవి సోషల్ మీడియా కోఆర్డినేటర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థినులను సత్కరించిఎంఈఓ

### నరేంద్ర చారికాంప్లెక్స్ హెచ్ఎం దేవేందర్ రావు

ప్రభాతవార్త ఎలిగేడు



పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఎలిగేడు ధూళికట్ట సుల్తాన్పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 69 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ నరేంద్ర చారి తెలిపారు శుక్రవారం ఎలిగేడు జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని మండల టాపరుగా నిలిచినందున కోడూరి సాహిత్యను ఎంఈఓ నరేంద్ర చారి కాంప్లెక్స్ హెచ్ఎం గంద్ర దేవేందర్ రావులు శాలువాలతో సత్కరించారు రెండో స్థానం సాధించిన జడ్పిహెచ్ఎస్ సుల్తాన్పూర్ విద్యార్థిని ఇజ్జగిరి ప్రణీతను ఎంఈఓ కాంప్లెక్స్ హెచ్ఎంలు శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల తో చదివి తమ తల్లిదండ్రుల ఉపాధ్యాయుల కలలను నిజం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిల తల్లిదండ్రులు సి ఆర్ పి లక్షీ ్మనారాయణ పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ కృషితోనే కులగణనకు కేంద్రం నిర్ణయం

కొనరావుపేట, ప్రభాతవార్త.



భారత్ జోడో యాత్రలో అన్ని వర్గాల ప్రజల బాధలు చూసి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కుల గణనపై మాట్లాడటం, ఆ దిశగా కృషి చేయడం మూలంగానే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ వ్యాప్తంగా జన గణనతోపాటే కుల గణనకు నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. శుక్రవారం కొనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్ర పటాలకు వారు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు జరిగినప్పుడు అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆ దిశగా రాహుల్ గాంధీ జోడో యాత్రలో చేసిన పోరాటం, కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. రైతులు పండించిన వరి ధాన్యం కొనడం లేదని బిఆర్ఎస్, బిజెపిలు రైతులు లేకుండా రైతు ధర్నా పేరు మీద రోడ్లపైకి వచ్చి కపట ప్రేమ చూపిస్తున్నారని, ప్రతి వరి గింజ కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శి బైరగోని నందు గౌడ్, డైరెక్టర్‌లు ఎండి.అజీం పాషా, లింబయ్య, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, సాసాల మల్లేశం, బందెల సదానందం, గొట్టె రుక్మిణి, కరోళ్ల భాస్కర్, చందగిరి గోపాల్, యూత్ అధ్యక్షులు బండి ప్రభాకర్, పాకాల వినయ్, రవి, శంకర్, ప్రదీప్ తదితరులున్నారు.

## జనగణన, కుల గణన ఆర్, కృష్ణయ్య విజయం

చందుర్తి మే 2 ప్రభాతవార్త:

దేశవ్యాప్తంగా జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్,కృష్ణయ్య విజయమని బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు అన్నారు, జనగణన, కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో చందుర్తి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్.కృష్ణయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు మాట్లాడుతూ.. దేశంలో అణగారిన వర్గాలకు న్యాయం జరగాలని బీసీల హక్కుల సాధన కోసం గత 50 సంవత్సరాల నుండిసంవత్సరాల నుండి జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య చేపట్టిన ఉద్యమంలో భాగంగా ప్రధాన డిమాండ్ జనాభా నిష్పత్తిలో భాగంగా విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన 27 నుండి శాతం42 శాతం రిజర్వేషన్ పెంచాలని, జనగణన లో కులగనన చేపట్టాలని చేస్తున్న పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి కులగణన లో జన గణన చేపడుతామని హామీ ఇవ్వడాన్ని స్వాగతి స్తున్నామన్నారు, ఈ కులగనున ద్వారా బీసీలకు అన్ని వర్గాల ప్రజలకు విద్యా ఉద్యోగ రాజకీయ



రంగాల్లో, ముఖ్యంగా చట్టసభల్లో ఎవరు వాటా ఎంతో జనాభా నిష్పత్తి ప్రకారం అవకాశం దక్కుతాయి అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భైరగో ని గోపి గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి వనపర్తి సతీష్, మండల ముఖ్య సలహాదారు తిప్పని నర్సయ్య,మండల కోశాధికారి తిప్పని శ్రీనివాస్, రామన్నపేట గ్రామ అధ్యక్షులు బాసూజీ వేణు, కార్యదర్శి బొడ్డు శంకర్ ,కోశాధికారి చిలుక శ్రీనివాస్, కార్యదర్శి సిర్రం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలులో జాప్యంపై రోడ్డెక్కిన రైతులు

కొనరావుపేట, ప్రభాతవార్త.



ధాన్యం కొనుగోలులో జాప్యం చేస్తున్నారని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు రోడ్డెక్కారు.

కొనరావుపేట మండలం నిజామాబాద్ ఎక్స్ రోడ్డు వద్ద రైతులు, బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో జాప్యం చేస్తూ రైతులను ఇబ్బందుకలు గురి చేస్తుందని అన్నారు. ఇప్పటికే 20 రోజుల నుంచి కొనుగోలు కేంద్రంలో ధాన్యం పోసిన రైతులకు ఇప్పటి వరకు కొనుగోలు చేపట్టలేదని, వెంటనే కొనుగోలులో జాప్యం చేయకుండా, రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా ఎప్పుఇకప్పుడు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపి, మాజీ ఎంపిపి చంద్రయ్య, మాజీ సర్పంచ్‌లు, రైతులు తదితరులున్నారు. సుమారు గంట పాటు రోడ్డుపై బైఠాయించడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. విషయం తెలుసుకున్న కొనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డికి అక్కడికి చేరుకొని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు పోయారు. కొనుగోలులో జాప్యం కాకుండా చూస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో వారు విరమించారు.

## క్షయ వ్యాధి పరీక్షలు

కొనరావుపేట, ప్రభాతవార్త.

క్షయవ్యాధితో బాధ పడుతూ మందులు వాడుతున్న వారి వద్ద ఉండే కుటుంబ సభ్యులకు కొనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవ్ వారికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రషీద్, ల్యాబ్ టెక్నిషియన్ జనార్ధన్, ఎస్‌టిఎస్ జేత్య, ఎస్‌జిఎల్ నాగరాజు, పిహెచ్‌సి సిబ్బంది ఉన్నారు.

## రాజీవ్ యువ వికాస్ రుణాలకు ఇంటర్వ్యూలు

### ఎంపీడీఓ, బ్యాంక్ అధికారులు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాస్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంట ర్వ్యూను శుక్రవారం ఎంపీడీఓ నటరాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాజీవ్ యువ వికాస్ రుణాల కోసం మండలంలోనిగ్రామాల వారిగా ఈ నెల 6వ తేది వరకు దరఖాస్తుల పరిశీలన, ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుధాకర్, యూనియన్ బ్యాంక్ అధికారులు, దరఖాస్తు దారులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న దేవాదాయ శాఖ అధికారులు

వేములవాడ, ప్రభాతవార్త.




వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంను దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్లు డి.కృష్ణ ప్రసాద్, టంకశాల వెంకటేష్, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌లు శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు అధికారులకు వేదోక్త ఆశీర్వచనం చేశారు. ఆలయ ఏఈఓ శ్రవణ్ కుమార్ అధికారులకు శాలువాతో సత్కరించి, లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట నునుగొండ రాజేందర్, ఎడ్ల శివ, పురాణం వంశీ మోహన్, గొట్టం గిరిబాబు తదితరులున్నారు.

# వేములవాడ వార్త



## రాజన్న గోశాలకు గడ్డి వితరణ

చందుర్తి మే 2 ప్రభాత వార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలకు చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన అంబిరి ప్రభాకర్, పోతుగంటి సురేష్ బాబు రెండు ట్రాక్టర్ల వరిగడ్డి ని గోశాలలో ఆలయ అధికారులకు శుక్రవారం అంద జేశారు, రాజన్న గోశాలలో కోడెలకు వరిగడ్డి ని అందజేసిన రైతులను అభినందించారు, ఈ కార్యక్రమంలో నాయకులు పోతుగంటి రంజిత్, పూడూరి నర్సింగం, లింగంపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల అభ్యున్నతికి ప్రత్యేక కృషి

### సింగిల్ విండో వైస్ చైర్మన్ మోహన్

చందుర్తి మే 2 ప్రభాతవార్త:



క్రీడల అభ్యున్నతికి ప్రత్యేక కృషి చేస్తామని చందుర్తి సింగిల్ విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్ అన్నారు, చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను శుక్రవారం ఆయన ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు, యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ వేసవిలో క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు, క్రీడల్లో గెలుపొందిన జట్లకు నగదు బహుమతితో పాటు షిల్డ్ లను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు, ప్రథమ జట్టుకు 20,000, ద్వితీయ జట్టుకు 10000 ప్రైజ్ మనీ ఇవ్వడం జరుగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ పుల్కం లచ్చయ్య నాయకులు నీరటి ప్రసాద్,పుల్కం శ్రీనివాస్ పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి క్రీడల్లో 35 నుంచి 45 జట్లు పాల్గొంటారని మోహన్ తెలిపారు.

## చికిత్స పొందుతున్న సీనియర్ కార్యకర్తను పరామర్శించిన చల్మెడ లక్ష్మీనరసింహారావు

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండల కేంద్రంలోని దసరా నాయక్ తండాకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లావుడ్య మోహన్ అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మోహన్ ఆరోగ్య పరిస్థితిని ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులుపాల్గొన్నారు.



# నిబంధనల మేరకు తనిఖీలు చేస్తే రాద్ధాంతం చేయడం సరికాదు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని మమత ఆసుపత్రిని ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అన్నప్రసన్న కుమారి తనిఖీలు చేశారని, దాన్ని కొంత మంది రాజకీయ నాయకులు రాద్ధాంతం చేయడం సరికాదని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు హితవు పలికారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్‌లో డిఎం అండ్ హెచ్ఓ అన్న ప్రసన్నను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు కలిశారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, కుర్మపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులను జిల్లా అధికారిగా తనిఖీ చేస్తే తప్పు ఏందని ప్రశ్నించారు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకే జిల్లా వ్యాప్తంగా వైద్యశాఖాఅధికారి అన్న ప్రసన్న తనిఖీ చేస్తున్నారని. అందులో భాగంగానే గోదావరి ఖనిలోని మమత ఆసుపత్రిని తనిఖీ చేశారని తెలిపారు. 2923లో గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణకు సంబంధించిన స్కానింగ్ మిషన్ ఏర్పాటు చేసి ఎలాంటి అనుమతి లేకుండా నడిపిస్తుంటే ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా లింగ నిర్ధారణ స్కానింగ్ మిషన్‌ను నడిపిస్తున్న ఆసుపత్రి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, కొంతమంది రాజకీయ నాయకులు వారికి మద్దతు తెలపడం బాధాకరమన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న వారికి రాజకీయ నాయకుల మద్దతు ఏంటని ప్రశ్నించారు. తన విధిలో భాగంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య శాఖ అధికారికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. తప్పుడు మార్గంలో ఆసుపత్రిని నిర్వహిస్తున్న నిర్వాహకులకు, మద్దతు తెలుపుతున్న రాజకీయ నాయకులు మరోసారి ఆలోచన చేయాలన్నారు. అక్రమంగా డిఎం అండ్ హెచ్ఓపై పెట్టిన కేసును తక్షణమే ఉపసంహరించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షని కూడా కలిశారు. దీనిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కూడా కలవనున్నట్లు వారు వెల్లడిరచారు. పెద్దపల్లి జిల్లా వైద్య శాఖ అధికారిని కలిసిన వారిలో జిల్లా కో కన్వీనర్ సంకనపల్లి లక్ష్మయ్య బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాల పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కట్టుకూరి సందీప్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి మండల అధ్యక్షులు బోసెల్లి నారాయణ, కన్నూరి బాపు, కాటుకూరి సంతోష్, కనుకుంట్ల రమేష్ తదితరులు ఉన్నారు.

మంథని వార్త

## మెరిసిన ప్రభుత్వ పాఠశాల బాలికలు

రామగిరి ప్రభాతవార్త:





రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో రామగిరి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలు ప్రభంజనం సృష్టించారు. మండలంలో 8 ప్రభుత్వ పాఠశాలల నుండి 167 మంది పరీక్ష రాయగ 158 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత శాతం 94 శాతం రామగిరి కేజీబీవీ పాఠశాల నుండి రావడం అభినందనీయం. అత్యధిక మార్కులు సిరిపురం శ్రీజ, ఎస్ . వర్షిత ఇద్దరు కూడా 580 మార్కులు సాధించారు. తర్వాత స్థానం జడ్.పి.హెచ్.ఎస్ బేగంపేట ప్రభుత్వ పాఠశాలకు చెందిన భాగాల రషిత 558 మార్కులతో రెండవ స్థానంలో ఉన్నది. చందనాపూర్ పాఠశాల విద్యార్థిని శ్రీజ 557 మార్కులతో మూడవ స్థానంలో ఉన్నదని ఎంఈఓ ఏ కొమురయ్య తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో చదివేటువంటి విద్యార్థులే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కూడా ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారానికి అనడానికి ఇదొక మంచి ఉదాహరణ అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివేటువంటి విద్యార్థులకు మంచి సౌకర్యాలతో పాటు ఖర్చులు లేకుండా ఉచిత విద్యను అర్హతకు కలిగినటువంటి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల ద్వారా విద్యను బోధించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని గ్రామాల్లో, పల్లెల్లోని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# గంజాయి అమ్మకం దారుల పట్టివేత

### గంజాయి పండించిన, తరలించినా,
### అమ్మిన సేవించిన వారి పైన కఠిన చర్యలు తప్పవు
### -డిసిపి కరుణాకర్

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో పెద్దపల్లి డిసిపి .పి కరుణాకర్ గంజాయి కేసు వివరాలను వెల్లడించారు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి లోని పెద్దపల్లి జోన్ లో గల పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సిపి రామగుండము అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి డిసిపి కరుణాకర్ ఆద్వర్యం లో, ఏసీపీ గజ్జి.కృష్ణ, సుల్తానాబాద్ సీఐ. జి. సుబ్బారెడ్డి పర్యవేక్షణ లో గుట్టు గా అమ్ముచున్న గంజాయి ముఠాను పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తో పాటు సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నారు. శుక్రవారం రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ లో గల పోత్కపల్లి రైల్వే స్టేషన్ దగ్గర నమ్మదగిన సమాచారం ఆదారంగా అనుమానస్పదంగా తిరుగుచున్న వ్యక్తులను పట్టుకొని వారి ని విచారించగా వారు గంజాయి అమ్మడానికి వచ్చినట్టు తెలియ చేయగా వారి వద్ద ఉన్న గంజాయిని చూపించగా అది 9.664 కిలోల ఎండు గంజాయి గా ఉంది, అట్టి గంజాయి తో పాటు ఒక మోటార్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకుని జాడి కిరణ్ ,జాడి ప్రకాష్ ,గుజ్జుల సాయి తేజ ,కొమురవెల్లి పవన్, ఇందివెల్లి సందీప్ కుమార్, లింగన్నపేట విష్ణువర్ధన్ అను ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు అదేవిధంగా కేల కుమార్



ఒరిస్సా రాష్ట్రం కు చెందిన నిందితుడు పరారి లో ఉన్నట్లు డిసిపి కరుణాకర్ తెలిపారు పట్టుకున్న గంజాయి విలువ రు.4,80,000/ ఒక మోటార్ సైకిల్, రెండు మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారువివరాల్లోకి వెళ్తే.రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ లో గల పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలో గల రైల్వే స్టేషన్ వద్ద కొందరు అనుమనుస్పదంగా ఉండి గంజాయి అమ్ముతున్నట్టుగా నమ్మదగిన సమాచారం మేరకు పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్, ఫోటో గ్రాఫర్ ఐ.వీరేశం తూకం వేసే వ్యక్తీ ఎస్డి ఇమ్రాన్ లను తీసుకొని వెళ్లి రైల్వే స్టేషన్ దగ్గరి కి వెళ్ళగా అక్కడ రైల్వే స్టేషన్ ముందర ఆరుగురు వ్యక్తులు ఉపయోగించిన మోటార్ సైకిల్ ప్లాటినా బైక్ వారి వద్ద ఉన్న రెండు మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు.

## ముప్పిరి తోటలో తాటి చెట్లను నరికివేత

ప్రభాతవార్త ఎలిగేడు:



ఎక్సైజ్ నిబంధనలను తుంగలో తొక్కి ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామానికి చెందిన మాజీ సర్పంచి తాటి చెట్లను నరకడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి తాటి చెట్లను నరకాలంటే ఎక్సైజ్ అధికారుల పర్మిషన్ చెట్ల వల్ల జరిగే నష్టం పై యజమాని ఎక్సైజ్ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే స్థానిక గౌడ సంఘం నాయకులతో మాట్లాడి తప్పనిసరి పరిస్థితి అయితే తప్ప చెట్లను నరకడానికి అనుమతి ఇస్తారు మాజీ సర్పంచ్ ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిబంధనలకు వ్యతిరేకంగా తాటి చెట్లను నరకడం అధికారుల దృష్టికి రాకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి నరికిన తాటి చెట్లు చెరువు శిఖములో ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం 432 సర్వే నంబరు లో మాజీ సర్పంచ్ కి 7 గుంటల భూమి ఉన్నట్లు రెవెన్యూ రికార్డులో ఉంటే అదనంగా చెరువు శిఖాన్ని కలుపుకున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు గ్రామపంచాయతీ నుండి ఎలాంటి పర్మిషన్ లేకుండా బోర్వెల్ వేయడంతో పంచాయతీ సిబ్బంది అధికారుల దృష్టికి తీసుకురావడంతో అధికారులు రెవెన్యూ అధికారుల ద్వారా భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించవలసి ఉంది కొందరు బ్రోకర్లు అధికారులను తప్పుదోవ పట్టించేందుకు ఇప్పటికే పావులు కదుపుతున్నట్లు విశ్వాసనీయ సమాచారము విషయమై ఎక్సైజ్ అధికారుల వివరణ కోసము ప్రయత్నం చేయగా అందుబాటులోకి రాలేదు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ టి ఆర్ నగర్ కి చెందిన నాయకులు కృష్ణమూర్తి శుక్రవారం రోజున సాయంత్రం కొత్త బస్టాండ్ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి కృష్ణ మూర్తి తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ వెంట టి ఆర్ నగర్ నాయకులు మాజీ కౌన్సిలర్ లు తదితరులు ఉన్నారు

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

జగిత్యాల టౌన్ ప్ర వార్త :

జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో మాతా ధన లక్ష్మి మ్రదేవి సేవలో శ్రీ ధనలక్ష్మి మ్ర సేవా సమితి వారి అధ్వర్యంలో శుక్రవారం కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేసారు. ఈ పూజల్లో మాతలు అధిక సంఖ్య లో పాల్గొని అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కాగా ఆలయ సప్తమ బ్రహ్మోత్సవాల సందర్భంగా 8 నుండి 12 వరకు జరుగునని, అందులో భాగంగా 11 ఆదివారం రోజున అమ్మవార్ల కళ్యాణ మహోత్సవంను నిర్వహించడం జరుగుతుందని నిర్వాకులు తెలిపారు. ఈకార్యక్రయంలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్,చైర్మన్. డాక్టర్ వడ్లగర్టాజన్న,ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాశ్రీనివాస్,ధర్మకర్త భారతారాజసాగర్,ఆలయ అర్చకుచిలుకముక్కు నాగరాజు, మహిళాసమితి సభ్యులు వొడ్నాలత,భారతాల గీత, జయశ్రీ, అన్నపూర్ణ,సంధ్య, పద్మావతి, భారతి, సమన, లక్ష్మి మ్రపాల్గొన్నారు

## మామిడి చెట్టుపై నుంచి పడి మేస్త్రీ మృతి

### -కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, రూ.3.5లక్షల పరిహారం చెల్లింపునకు ఒప్పందం

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఎన్టీపీసీ పిటిఎస్‌లో మామిడిచెట్టుపై నుంచి కింద పడి పికె రామయ్య కాలనీకి చెందిన కోగిసర్ సునాని (42) అనే మేస్రిశుక్రవారం మృతి చెందాడు. ఎన్టీపీసీ పిటిఎస్‌లోని శ్రీ చైతన్య స్కూల్ కాంపౌండ్ వాల్ వద్ద మేస్త్రి పని చేస్తూ భోజన విరామ సమయంలో క్వార్టర్స్ దగ్గరలో ఉన్న మామిడి చెట్టు ఎక్కి కాయలు తెంపుతుండగా, ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడి తలకు, ఎడమ చెవికి తీవ్ర గాయాలు అయ్యాయి. అతన్ని పిటిఎస్‌లోని ధన్వంతరి ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్లు పరిశీలించి మృతి చెందాడని తెలిపారు. మృతుని కుమారుడు రాహుల్ సునాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎన్టీపీసీ ఎస్ఐ ఎం.మానస వివరించారు. కాగా మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించేందుకు మృతుడు పని చేస్తున్న కాంట్రాక్టర్‌తో తోటి కాంట్రాక్టర్లు చర్చించారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, 3.5లక్షల పరిహారం చెల్లించేందుకు ఒప్పందం కుదిర్చారు.

## ఇద్దరికీ చూపులు ప్రసాదించిన జంపాల యాదగిరి

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలం నేత్రదానం చేసిన జంపాల యాదగిరికిఅభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు జీడీ నగర్ నివాసి అయిన జంపాల యాదగిరి అనారోగ్యంతో మృతి చెందగా చెరుకు సదానందం, సుధాకర్ నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు పాలకుర్తి మండల అధ్యక్షులు భీమనపల్లి పృథ్వీరాజ్ జాతీయ కార్యదర్శి మేర్గు.భీష్మాచారి.ఆధ్వర్యంలో ఎల్విపి టెక్నీషియన్ ప్రదీప్ సహకారంతో కార్నియాలు సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ కు పంపించారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య జమున, బాబు మనీష్, కుటుంబ సభ్యులు సంతోష్, సదానందం, శ్రీరాముల శ్రీనివాస్, జంపాల సుధాకర్, మరియు సహకరించిన బంధు మిత్రులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, సభ్యులు లింగమూర్తి, కే ఎస్ వాసు. పాలకుర్తి మండల అధ్యకులు భీమనపల్లి పృథ్వీరాజ్ మరియు సభ్యులు బొడ్డుపల్లి లక్ష్మణ్, దేవి లక్ష్మీనరసయ్య, చింతకింది కనకయ్య అభినందనలు తెలిపారు

## తల్లిదండ్రులను కోల్పోయిన అనాధలకు రూ. 87 వేలు సాయం

ధర్మపురి,ప్రభాతవార్త:



తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారిన ముగ్గురు పిల్లలకు జగిత్యాల జిల్లా యాదవ సంఘం అడహాక్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రూ. 87132 విరాళంగా అందించారు.వివరాలు ఇలా ఉన్నాయి. ధర్మపురి మండలం నక్కల పేట గ్రామానికి చెందిన పుట్ట నరసయ్య ,జమున దంపతులు ఇటీవల మరణించగా వారి ముగ్గురు పిల్లలైనా అఖిల , రాజేష్, శరత్ లు అనాధలుగా మారారు. ఈ విషయాన్ని తెలుసుకున్న యాదవ సంఘం అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ స్పందించి, జిల్లాకు చెందిన యాదవ్ కులస్తులందరికీ సమాచారం అందించి బాధిత కుటుంబానికి సాయం అందించాలని కోరాడు. తన వంతు కొంత సాయంతో పాటు తమ కులస్తుల ద్వారా సేకరించిన విరాళాలను కలిపి శుక్రవారం యాదవ సంఘం కమిటీ అడహాక్ సభ్యులతో కలిసి ఇట్టి విరాళాలను అనాధ పిల్లలకు అందించారు.

## మృతుడి కుటుంబానికి రూ. 10 వేలు సాయం

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణానికి చెందిన మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు భూమరాజు గురువారం రాత్రి గుండెపోటుతో మరణించగా ప్రభుత్వ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరు లక్ష్మణ్ కుమార్ సతీమణి అట్లూరి కాంత కుమారి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేలు సాయం అందించారు.భూమరాజు మరణించడం బాధాకరమైన విషయమని , ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె కోరారు.

## క్రీడాకారిణికి రూ. 12 వేలు విరాళం

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి పూజిత పవర్ లిఫ్టింగ్ విభాగంలో రాణిస్తూ ఉత్తరాఖండ్ లో ఈ నెల 5 నిర్వహించనున్న ఏషియన్ ఇంటర్నేషనల్ పోటీల్లో పాల్గొనే అర్హత సాధించింది. పోటీల్లో పాల్గొనడానికి వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి ఉండగా, సదరు క్రీడాకారిణిని ప్రోత్సహించేందుకు ధర్మపురి కి చెందిన వీరా జిమ్ నిర్వాహకుడు పోతంశెట్టి నరేష్ ఆధ్వర్యంలో జిమ్ సభ్యులు రూ. 12 వేలు విరాళంగా అందించారు.ఈ సందర్భంగా జిమ్ నిర్వాహకుడు నరేష్ ను జిమ్ సభ్యులతోపాటు స్థానికులు అభినందించారు.

## నృసింహాలయంలో నేటి నుండి నృసింహ నవరాత్రోత్సవాలు

ధర్మపురి, ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో శనివారం నృసింహస్వామి జయంతి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.ఈనెల 3 నుండి 11 వరకు నిర్వహించనున్న ఇట్టి ఉత్సవాల కోసం దేవాలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 7 న స్వామివారికి సహస్ర కలిశాభిషేకం, 8న చందనోత్సవం, 9 న అన్నకుటోత్సవం, పల్లవోత్సవం, వసంతోత్సవం, 10 న లక్ష తులసి అర్చన, 11న నృసింహ జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని, ఉత్సవాలను విజయవంతం చేయాలని దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ చెక్కు రవీందర్ లు కోరారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం

వెల్గటూర్ ప్రభాతవార్త :



వెల్గటూర్ మండలంలోని కోటిలింగాల దేవస్థానంలో శివపార్వతుల కళ్యాణం వైభవముగా శుక్రవారం నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు అనంతరం ఆలయ అర్చకులు అధికారులు ఆయనకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు ఈ కళ్యాణ,మహోత్సవానికి నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, కళ్యాణ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ఎండపల్లి ,ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల పేదల ఆరోగ్యం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు,సంజీవని హాస్పిటల్ వైద్యులు ప్రశాంత్ నిర్వాహకులు హఫీజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంజీవని హాస్పిటల్, మెడికవర్ హాస్పిటల్ వారిచే సంయుక్తంగా ఆదివారం రోజున నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మండల, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రజలు నిరక్ష్యం,అజాగ్రత్తగా వ్యవహరించరాదని, వారికి అవగాహన కల్పించేందుకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.ఈ శిబిరంలో ప్రజలకు, విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి,మందులను పంపిణీ చేస్తామని. మిగతా వివరాలకు ఈ కింది ఫోన్ నెంబర్ 9010590108 ను సంప్రదించగలరని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## దేశ వ్యాప్త కుల గణన హర్షణీయం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

దేశవ్యాప్తంగా కుల గణన చేపడతామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించడం హర్షించదగ్గ విషయమని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఒగరంటి బార్గవరాం పేర్కొన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భార్గవ్ మాట్లాడుతూ దేశవ్యాప్త కుల గణన ను స్వాగతిస్తున్నామని ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోడీకి బీసీ సంఘాల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద చేసిన పోరాట ఫలితమే దేశవ్యాప్త కుల గణన అని అన్నారు.గత కొన్ని సంవత్సరాల కాలం నుండి బీసీ సంఘాలు విస్తృతమైన చర్చలు, పోరాటాలు జరుపుతున్నప్పటికీ గత ప్రభుత్వాలు బీసీలను పట్టించుకోలేదని కుల గణనతో బీసీలపై ప్రధాని మోడీకి ఉన్న చిత్తశుద్ధి వల్ల జనగణన కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కుల గణన పూర్తి చేయడంతో పాటు జనాభా దామాషా ప్రకారం దేశవ్యాప్తంగా ఉన్న బీసీలకు విద్యా ,ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లను పెంచాలని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని అగ్రవర్ణ పేదలకు కల్పించిన 10 శాతం రిజర్వేషన్లను వెంటనే రద్దు పరచాలని దేశవ్యాప్తంగా 10 శాతం ఉన్న అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు ఎలా అమలు చేస్తారని రెండున్నర శాతం మాత్రమే పేద అగ్రవర్ణాలు ఉన్నారని వారికి మాత్రమే రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.కుల గణన కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో కొందరు కాంగ్రెస్ నాయకులు కుల గణన హీరో రాహుల్ గాంధీ అని ప్రకటించడం చాలా విడ్డూరంగా ఉందని యాభై సంవత్సరాల కాంగ్రెస్ పాలన ఎంతో మంది కాంగ్రెస్ ప్రధాన మంత్రులు మారిన బీసీ కుల గణన ఎందుకు చేయలేదొ కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో కాళ్ళ రాజయ్య ముదిరాజ్,కంకణాల లక్ష్మణ్,ఎలివేణి గంగయ్య, కంకణాల రిషి కుమార్ ,జెట్టి రాములు తదితరులు పాల్గొన్నారు



# ధర్మపురి వార్త

## ప్రధాని మోడీ చిత్ర పటానికి క్షీరాభిషేకం

కుల గణన,జన గణన ప్రకటనపై హర్షాతిరేకం

ఎండపల్లి, ప్రభాతవార్త:



దేశవ్యాప్తంగా కులగణనకు మోడీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడం పట్ల మండలంలోని రాజారాంపల్లి వివేకానంద కూడలి వద్ద బిజెపి మండల అధ్యక్షులు రావు హనుమంతరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సమక్షంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు మాట్లాడుతూ, బుధవారం జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో,జనాభా లెక్కలతోపాటే కులగణనను నిర్వహించాలని తీర్మానించడం పట్ల అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొంటూ, కాంగ్రెస్ పార్టీ కూడా కేంద్రంలో దశాబ్దాలుగా అధికారంలో ఉన్నప్పుడు ఈ అంశాన్ని విస్మరించిందని, అధికారం పోయాక విమర్శలు తప్ప చేసేది ఏం లేదని అన్నారు.మన దేశప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా బీసీ,ఎస్సీ, ఎస్టీ లతో సహా అన్ని వర్గాల ప్రజలు అందరూ స్వాగతిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు,బిజెపి మండల అధ్యక్షులు రావు హన్మంత రావు,ఉపాధ్యక్షులు గోపనవేని గంగాచలం,వేనంక మహేందర్,ప్రధాన కార్యదర్శులు పొన్నం నరేష్,సబ్బు సంతోష్, బీజేవైఎం మండల అధ్యక్షులు జక్కుల సాగర్,ఓబిసి మోర్చ ఉపాధ్యక్షులు మెట్టుపల్లి సాగర్,మండల కార్యదర్శి మామిడిపెల్లి రమేష్ , నాయకులు ఎలేటి బాస్కర్ రెడ్డి,మూల ప్రశాంత్,సిగిరి ఆనంద్,బండి రవీందర్,భూత్ అధ్యక్షులు అలుక రమేష్, కార్యకర్తలు వడ్డాపురం ప్రశాంత్ ,దాసరి సాయి కుమార్,దాసరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం కళాశాలను సందర్శించిన ఇంటర్ బోర్డు అధికారులు

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలంలో శుక్రవారం ఈరోజున బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ప్రత్యేక అధికారులు, పరిశీలకులు కె. వసుంధరదేవి ,పెద్ద పల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి.ఐ.ఈ.ఓ డి.కల్పన,స్థానిక ధర్మారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ల పెరుగుదల, ప్రస్తుతం జరగబోయే సప్లమెంటరీ పరీక్షలకు సంబంధించిన బోర్డు రూపొందించిన 20 రోజుల కార్యచరణను తక్షణమే అమలు చేయవలసిందిగా అధ్యాపకులను ఆదేశించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు పరీక్షలను విజయవంతంగా కష్టపడి ఇష్టంతో చదవాలని సూచించారు. అధ్యాపకులు విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో కార్యాచరణ జరపాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి.గీతవాణి, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్‌తో కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో అధికంగా ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఉండాలని అన్నారు. పెద్దపల్లిలోని కూనారం జంక్షన్, కమాన్ జంక్షన్, బస్ స్టాండ్ జంక్షన్, మంథని ఫ్లైఓవర్ వద్ద సాధ్యమైన మేర రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జంక్షన్‌లో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని, అవసరమైన ౖలైటింగ్ సౌకర్యం కల్పించాలని, జంక్షన్ల కంటే ముందు ఇరు వైపులా అవసరమైన బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని రహదారి పిచ్చి మొక్కల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లారీలు, ట్రాక్టర్ లు, భారీ వాహనాలు, కార్లకు ముందు వెనుక తప్పనిసరిగా రేడియం స్టిక్కర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.రాజీవ్ రహదారి పై అవసరమైన చోట పోలీస్, ఆర్‌టిఓ అధికారుల సమక్షంలో రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. రహదారిపై అవసరమైన చోట హైమాస్ లైటింగ్ కోసం ప్రతిపాదనలు అందించాలని అన్నారు. రహదారిపై టర్నింగ్ దగ్గర వెంటనే రేడియం స్టిక్కర్లతో బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకంపై విస్తృత ప్రచారం కల్పించాలని, జిల్లాలోని బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులను, యాక్సిడెంట్ ఏరియాలో స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రిబుల్ రైడిరగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మ్కొబెల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్‌అండ్‌బి ఈఈ భావ్ సింగ్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏసీపీలు రమేష్, కృష్ణ, కలెక్టరేట్ పర్యవేక్షకులు బండి ప్రకాష్, ట్రాఫిక్ సిఐ, ఎస్‌ఐలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గత పాలనకు ప్రజా పాలనకు తేడాను రైతులే గమనించాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన విప్**

కొనరావుపేట, ప్రభాతవార్త.

ధాన్యం కొనుగోలు విషయంలో గత పాలనకు, ప్రజా ప్రాలనకు మధ్య తేడాను రైతులే గమనించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కొనరావుపేట మండలంలోని నాగారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో వేగవంతంగా వడ్ల కొనుగోలు జరుగుతుందని, రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. జిల్లాలో యాసంగి మార్కెట్ సీజన్ మే 01 నాటికి 2021-22లో 175 కొనుగోలు కేంద్రాల ద్వారా 233 మెట్రిక్ టన్నులు, 2022-23లో 229 కొనుగోలు కేంద్రాల ద్వారా 9వేల 424 మెట్రిక్ టనులను గత ప్రభుత్వం కొనుగోలు చేస్తే, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2023-24లో 220 కొనుగోలు కేంద్రాల ద్వారా 67వేల 520 మెట్రిక్ టన్నులను, ప్రస్తుత సంవత్సరం 244 కొనుగోలు కేంద్రాల ద్వారా 72వేల 484 మెట్రిక్ టనులను కొనుగోలు చేశామని అన్నారు. గత ప్రభుత్వం కంటే ఎన్నో రేట్లు అధికంగా ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా కొనుగోలు చేసిన ధాన్యంలో రైతులకు వడ్ల డబ్బులు సకాలంలో చెల్లిస్తున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలు పట్ల రాజకీయాల కోసం రైతులను అనవసర



ఆందోళనకు గురి చేయవద్దని, ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరూ కూడా రాజకీయాల ఆకాంక్షల కోసం తప్పుడు ప్రచారాలు చేసే వారి మాటలు నమ్మవద్దని, ప్రతి రైతు వద్ద నుంచి ధాన్యం సేకరించి మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు.

**వయోపరిమితి పెంపును అమలు చేస్తూ నియామకపు పత్రాలు**

## అందజేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో 3540 సంవత్సరాల వయో పరిమితి పెంపును అమలు చేస్తూ నియామక పత్రాలు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ౖచెర్మన్ బి. జనక్ ప్రసాద్, సింగరేణి సిఅండ్ఎండి బలరాం నాయక్ చేతుల మీదుగా శుక్రవారం ప్రజా భవన్‌లో అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లుగా అమలు చేయని హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేసి చూపిందని, ఇప్పుడు సింగరేణిలో నియామకాలు, ఉత్పత్తి, కార్మికుల సంక్షేమం అన్ని వేగంగా సాగుతున్నాయని అన్నారు. ఐఎన్‌టియుసి సెపకటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ౖచెర్మన్ బి.జనక్ ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో సింగరేణి కార్మికులకు న్యాయం జరుగుతుందని అన్నారు. కార్మికుల సొంతింటి కల, పెర్క్స్‌పై ఆదాయపు పన్ను మినహాయింపు, మారుపేర్ల మార్పు, డిస్మిస్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కోరగా, దానికి సానుకూలంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంబంధిత నిర్ణయాలను త్వరితగతిన తీసుకుంటామని

## మహిళా సమస్యల పరిష్కార వేదిక శుక్రవారం సభ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



మహిళా సమస్యలన్నింటికీ శుక్రవారం సభ ఒక పరిష్కార వేదికగా నిలుస్తుందని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి అన్నారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని మార్కండేయనగర్ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి మాట్లాడుతూ ప్రతి మహిళా, గర్భిణీ, బాలింత శుక్రవారం సభకు తప్పక హాజరు కావాలని సూచించారు. సభలో పలు విషయాలు చర్చించుకోవడం ద్వారా మహిళల్లో మానసిక ఉత్తేజం కలుగుతుందని అన్నారు హెల్త్, అంగన్వాడీ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు శుక్రవారం సభకు హాజరవుతరానికి తెలిపారు. మహిళల సమస్యకు అప్పటికప్పుడే పరిష్కారం లభిస్తుందన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో జిల్లాలో మహిళలందరికీ సుమారు 50 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని,వాటిని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ ఉచిత ఆరోగ్య పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రాథమిక విద్యతో పాటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పిల్లలు సృజనాత్మకతను పెంపొందించే ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. సిడిపిఓ సబిత మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు.

## భూ భారతి చట్టం ప్రకారం దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార**

**పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్!! ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై!! జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, మే 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి!! మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి!! భూ సమస్యల పై!! ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4!! మండలాల్లో!! రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759!! దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు.!! హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా ౖబెనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు.!! భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్!! సమస్యలు!! పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు!! అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు.!! మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు. గతంలో పంపిణీ చేసిన అసైన్డ్!! భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద ౖలెతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని!! అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు. నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షి ంచాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా,!! పారిశుధ్య నిర్వహణ,!! ఓఆర్ఎస్ ప్యాకేట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమై!!న మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడారు. ఈ వీడియో సమావేశంలో ఆర్డీఓలు!! బి.గంగయ్య, ప్రాజెక్టు ౖడెరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తహశీల్దార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు, రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం


*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*




తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాబినెట్ సమావేశంలో జనాభా లెక్కల తో పాటు కుల గణన చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోడీ తీర్మానించడం హర్షనీయమని అన్నారు. ఈ నిర్ణయాన్ని తీసుకున్న సందర్భంగా ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ, కర్ణాటక రాష్ట్రంలో కుల గణన లెక్కలను తప్పుగా చూపిస్తున్నారని బీసీలకు అన్యాయం చేసే విధంగా వ్యవహరించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జనాభా లెక్కల తో పాటు కుల గణనను బిసి, ఎస్సి, ఎస్టీలు కూడా స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ అధ్యక్షుడు శ్రీనివాస్,బీజేవైఎం మండల అధ్యక్షులు వినయ్ యాదవ్, మధుసూదన్,ఆశీర్వాద్,భాస్కర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## శుభోదయ విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్.

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*





.పదవ తరగతి ఫలితాలలో తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శుభోదయ సరస్వతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల విజయకేతనం ఎగరవేశారు.విడుదలైన 10 ఫలితాలలో 100!! ఉత్తీర్ణత విద్యార్థులు సాధించారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అభినందించి సన్మానించారు.కే సాత్విక 562,సోఫియా 561,ఏ నికిత 559 లు అత్యధిక మార్కులు సాధించారు.500 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 21 ఉన్నారు. విద్యార్థులను,ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ అభినందించారు.

## ట్రాఫిక్ ఇబ్బందులు కలిగించకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలి

*చిట్యాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త*

చిట్యాల పట్టణంలో జాతీయ రహదారిపై చేపట్టిన వంతెన నిర్మాణం సమయంలో వాహనాలను సర్వీస్ రోడ్, భువనగిరి రోడ్డుకు దారి మళ్ళించడం జరిగిందని సిఐ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వ్యాపార వర్గాలు కూరగాయల, పూల బండ్లు, పండ్ల బండ్లు, టిఫిన్ సెంటర్, చికెన్ షాప్, ఆటో యజమానులు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వ్యాపారాలు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ మేరకు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో వ్యాపార వర్గాలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఐ ధర్మ, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఎం శ్రవణ్ కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## కుల గణన తీర్మానం తెలంగాణ అసెంబ్లీ రోల్డ్ మోడల్ గా నిలిచింది

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



రాహుల్ గాంధీ చేసిన జోడు యాత్ర లో భాగంగా జనగణలతో పాటు కుల గణన చేయాలన్న సంకల్పం తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కులగనన తీర్మానం చేయడంతో తెలంగాణ అసెంబ్లీ రోల్డ్ మోడల్ గా నిలిచిందని పిసిసి కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ బలపరచడంతో ఆమోదం తెలపడం జరిగింది అన్నారు. రాహుల్ గాంధీ చేసిన జూడో యాత్రలో జన గణనతో పాటు అన్ని కులాల గణన నిర్వహించాలని సంకల్పం తో దేశంలో కుల గణన చేయడం కాంగ్రెస్ పార్టీ విజయమైన అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూసా రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు, ఎండి హమీద్, చుక్క శేఖర్, వెంగళ అశోక్, అడ్డగట్ల శంకర్, పైసా ఆంజనేయులు, నేరెళ్ల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎండలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



ఎండలు, వడగాలులతో జరిగే ప్రమాదాలు పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని శుక్రవారం ఒక ప్రకటన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయని, అకాల వర్షాలు వల్ల భూమి నుండి వేడి వస్తుందని, ఎండ తీవ్రత కూడా అధికంగా ఉంటున్నందున ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు ఆరోగ్య సంరక్షణ చర్యలు పాటించాలని సూచించారు . ఎండ బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, ఎండ అధికంగా ఉన్న సమయాల్లో బయటకు వెళ్లకుండా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని ప్రజలు ఇళ్లు నుంచి బయటకు రావొద్దని సూచించారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని స్పష్టం చేశారు. వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు.చిన్నారులు, వయోవృద్ధులతో ప్రయాణం శ్రేయస్కరం కాదని ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఇంటి నుండి బయటికి వస్తే తలకు ఎండ తగలకుండా గొడుగు, కండువా,టోపితో కవరు చేయాలని సూచించారు. మంచినీళ్లు అధికంగా తీసుకోవాలని తీసుకోవాలని, వదులుగా ఉన్న కాటన్ దుస్తువులను ధరించాలని తెలిపారు. ఎండ అధికంగా ఉన్న సమయాల్లో దూర ప్రయాణాలు చేయకూడదని తెలిపారు. వడదెబ్బకు గురికాకుండా తరచుగా ఓ.ఆర్.ఎస్ ద్రావణం, మజ్జిగ, నిమ్మరసం తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి ఉపశమనం ఉంటుందని అన్నారు. ఎండలు వల్ల చర్మం పై ఎర్రటి దద్దుర్లు, పొడిబారడం లాంటి మార్పులను ప్రజలు గమనించాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం పనులు కూలీలు ఉదయం 6 నుండి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 6 గంటలు వరకు పనులు చేపించాలని, పనులు జరుతున్న ప్రదేశాల్లో రక్షణ, జాగ్రత్తలు పాటించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

*వీర్నపల్లి ప్రభాత వార్త:*



దేశంలో జనాభా లెక్కలతో పాటు కుల గణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం నాడు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (దిదిశితి) సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు మాలోత్ లక్పత్ నాయక్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలు సంబరాలు జరిపారు ప్రధాన మంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ, స్వీట్స్ పంపిణి చేశారు కుల గణన సామాజిక న్యాయం దిశగా ముందడుగు" అని పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు. కుల గణన ద్వారా వెనుకబడిన వర్గాలకు మెరుగైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందాని నేతలు తెలిపారు. దేశ అభివృద్ధిలో ప్రతిఒక్కరికీ సమాన భాగస్వామ్యం ఉండాలన్న ప్రధాని నరేంద్ర మోదీ దృక్పథానికి ఇది ప్రతిబింబం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు , ఉపాధ్యక్షులు మాడుగుల లింబాద్రి బండారి మహేష్ మాలత్ ప్రకాష్ బోడ వెంకటేష్ భానోత్ పెద్దరాజు చింతల ప్రశాంత్ మూడవతు రఘు మామిండ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు..

# లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకెళ్లాలి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:(*

విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని లక్ష్యానికి అనుగుణంగా ముందుకు సాగాలని కెరీర్ గైడెన్స్ ఇంచార్జ్ ఉపాధ్యాయులు బోయన్న గారి నారాయణ అన్నారు. పదవ తరగతి పరీక్షల ఫలితాల అనంతరం శుక్రవారం గంభీరావుపేట మండలం దమ్మనపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గత విద్యా సంవత్సరంలో ప్రతి పాఠశాల లో ఒక ఉపాధ్యాయుడికి కెరియర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ పై రెండు రోజులు శిక్షణ కార్యక్రమ ప్రభుత్వం చేపట్టినట్లు తెలిపారు. మంచి కోర్స్ అని చూడకుండా ఎవరికి ఇష్టమైన కోర్సు వారు ఎన్నుకొని చదువు ఆగిపోకుండా చూసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఏ వృత్తిలో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, లాయర్లు ఇంజనీరు, డాక్టరు గా స్థిరపడాలో ఇప్పుడే నిర్ణయించుకొని దానికి అనుగుణంగా కోర్సులు ఎంపిక చేసుకోవాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు ఒక ఉపాధ్యాయుడికి కెరియర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ పై రెండు రోజులు శిక్షణ ఇవ్వడం మంచి ఉద్దేశం అన్నారు. పదవ తరగతి తర్వాత ఏమి చేయాలో ఇటు విద్యార్థులకు అటు తల్లిదండ్రులకు ఎక్కువ శాతం తెలియడం లేదన్నారు. ప్రతి పాఠశాల కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ ఇన్చార్జిలు విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడికాడి కొమురయ్య లతోపాటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం

**వీణవంక, ప్రభాత వార్త:**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా కులగణన, జనగణన ను కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు రాహుల్ గాంధీ, ఖర్గే లు చేసిన విజ్ఞప్తిని



స్వీకరించి కేబినెట్ లో తీర్మానించినందున హర్షిస్తూ శుక్రవారం మండల బిజెపి అధ్యక్షుడు బత్తినీ నరేష్ ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి బీజేపీ నేతలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహరాజు, మాజీ అధ్యక్షుడు రామిడి ఆది రెడ్డి, మాజీ సర్పంచ్ ఎనగంటి విజయ శ్రీనివాస్, నేతలు ఉడుత కుమార్, ఈదునూరి కుమార్, నాగరాజు, ముత్యాల రవీందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలోని ఇందిరా క్రాంతి పథకం ద్వారా కొనుగోలు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం సందర్శించి వరి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. రైతు సోదరులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఒక బస్తకు తరుగు పేరిట రెండు కిలోలు కట్ చేస్తున్నారని ఆ సమస్యను పరిష్కరించాల్సిందిగా రైతు సోదరులు చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన వారు ఏపీఎంతో ఫోన్ లో మాట్లాడి బస్తాకు కిల చొప్పున తప్ప ఎక్కువ కట్ చేస్తే కఠిన చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు. అనంతరం హమాలీ సోదరులు ధాన్యం కొనుగోలు కేంద్రంలో పనిచేస్తున్న తమకు మంచినీటి వసతి, మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వడం లేదని తెలుపగా తక్షణమే హమాలీ సోదరులకు మంచినీటి వసతి తో పాటు మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి, యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, మ్యాకమల్ల అశోక్, మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంగ అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు రామిడి సూర్యతేజారెడ్డి, రైతు సోదరులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో కరాటే శిక్షణ తరగతులు ప్రారంభం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**
గ్లోబల్ షోటోకాన్ కరాటే దో ఇండియా జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో వేసవి ప్రత్యేక కరాటే శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కరాటే శిక్షణ తరగతులను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, ఎక్సైజ్ ఎస్ఐ వినోద్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ఏఎంసి మాజీ డైరెక్టర్ ఎండి. ఖాలీద్ హుస్సేన్, కాంగ్రెస్ అధ్యక్షులు మేకల తిరుపతి, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు సమ్మయ్య, సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మణమూర్తి, కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ పాల్గొన్నారు.



## క్రీడలతో పిల్లల్లో నాయకత్వ లక్షణాలు
### -- జడ్జి పిబి కిరణ్ కుమార్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు క్రీడలకు దూరంగా ఉంటున్నారని, అందువల్ల వారిలో స్నేహ భావము, నాయకత్వ లక్షణాలు, మరొకరితో సమన్వయం చేసుకోవడం తగ్గుతుందని హుజురాబాద్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి పిబి కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో స్వచ్ఛ హుజురాబాద్ కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత వేసవి క్రీడా శిక్షణ



శిబిరం ప్రారంభమైంది. ఈ సందర్భంగా న్యాయమూర్తి కిరణ్ కుమార్ మాట్లాడుతూ బాల్యంలో పిల్లల జీవితాల్లో విద్య, క్రీడలు అనేక మార్పులు తెస్తాయని అన్నారు. విద్యాభ్యాస సమయంలో కేవలం పుస్తకాల పురుగు లాగా ఉండకుండా క్రీడల పట్ల ఆసక్తి ఉంటే శరీర దృఢత్వంతో పాటు మానసిక వికాసం లభిస్తుందని అన్నారు. క్రీడలు వారిలో అనేక మార్పులకు నాంది పలుకుతాయని అన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీ పిల్లల్లో మార్పుల కోసం వేసవి క్రీడా శిబిరం లాంటి బృహత్తర కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. దీనివల్ల పిల్లల్లో మంచి భావాలు పెరుగుతాయని, మంచి భావాలు కలిగిన పిల్లలు పెద్దవారైతే మంచి పౌరులుగా మారుతారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను వేసవి సెలవులలో వృధాగా గడపకుండా క్రీడా శిబిరంలో చేర్పించాలని ఆయన సూచించారు. హుజురాబాద్ ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరం లో తమ పిల్లలకు క్రీడలను నేర్పుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన అన్నారు. హాకీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు పిల్లల్లో నాయకత్వ లక్షణాలను పెంచుతాయన్నారు. సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్ రావు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్లాస్టిక్ వల్ల భవిష్యత్ తరాలు ఇబ్బందులు పడతాయని అన్నారు. హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు తోట రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి క్రీడా ఉచిత శిక్షణా శిబిరానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. హాకీ క్లబ్ మాజీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి శిక్షణా శిబిరంలో తమ పిల్లలకు వారికి నచ్చిన ఆసక్తి ఉన్న క్రీడలలో శిక్షణ ఇప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ కె. సమ్మయ్య మాట్లాడుతూ హుజురాబాద్ మున్సిపాలిటీని ప్రజల సహకారంతో సుందర పట్టణంగా తయారు చేయడం జరుగుతుందని, ఇంతే కాకుండా పిల్లలను సైతం సెలవుల్లో వారిలో దాగివున్న క్రీడా స్ఫూర్తిని బయటికి తీసుకొని రావడానికి ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి మద్దతు పలకాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ రిటైర్డ్ ఎంఈఓ. రామ్ కిషన్ రాజు, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ నవీన్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సొల్లు సారయ్య, సలహాదారు కొన్ని రాజిరెడ్డి, ట్రస్మా అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఏఈ సాంబరాజు, వాకర్స్ మాజీ అధ్యక్షులు గోవర్ధన్, వేముల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో హాకీ, కబడ్డీ, ఫుట్ బాల్, కరాటే, వాలీబాల్, ఖో ఖో, క్యారం, అథ్లెటిక్స్ మొదలైన అంశాల్లో శిక్షణ ఇస్తున్నారు.

## రాజీవ్ యువ వికాస దరఖాస్తుల పరిశీలన

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**
హుజురాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలన కార్యక్రమం జరుగుతుందని హుజురాబాద్ మండల పరిషత్ అధికారిని తూర్పాటి సునీత



తెలిపారు. హుజురాబాద్ మండలంలో రాజీవ్ యువ వికాస పథకం కోసం 1724 మంది దరఖాస్తు చేసుకున్నారని, ఆయా దరఖాస్తులను గ్రామాల వారీగా కార్యదర్శులు తనిఖీలు చేస్తున్నారని అన్నారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు దరఖాస్తుతో జతచేసిన పత్రాలను కార్యదర్శులకు చూపాలని అన్నారు. ప్రతి దరఖాస్తును పరిశీలించడం జరుగుతుందని దరఖాస్తుదారులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆమె అన్నారు.

## నేరాల నియంత్రణలో సిసి కెమెరాలు ఎంతో దోహదపడతాయి
### -- కాజీపేట ఏసిపి తిరుమల్

**కమలాపూర్, ప్రభాత వార్త:**
నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంత దోహదపడతాయని కాజీపేట డివిజన్ ఏసిపి తిరుమల్ అన్నారు. కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామంలో కమలాపూర్ సిఐ హరికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఏసిపి తిరుమల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రధాన వీధుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో గ్రామ ప్రజలకు ప్రత్యేక భద్రత ఏర్పడుతుందని తెలిపారు. నేరాల నియంత్రణ కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గంజాయి వంటి మత్తుపదార్థాలకు యువత బానిసలు అవుతూ వారి జీవితాలతో పాటు కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో గ్రామ ప్రజలు వారి జీవనాలకు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏఎమ్ ఎలక్ట్రికల్స్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం

**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం చల్లూరు గ్రామంలో ఏఎమ్ ఎలక్ట్రికల్స్ వారి ఆధ్వర్యంలో చలి వేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎమ్



ఎలక్ట్రికల్స్ యజమాని నసీరుద్దీన్ మాట్లాడుతూ.... వేసవి కాలంలో ప్రయాణించే ప్రయాణికులకు, చుట్టుపక్కల నుండి చల్లూరు గ్రామానికి అనేక మంది ప్రజలు ఇక్కడికి వస్తారని, వారిని దృష్టిలో పెట్టుకొని ఈ వేసవికాలంలో రిఫ్రిజిరేటర్ తో చల్లని నీరు అందించాలని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. మాజీ సర్పంచ్ జ్యోతి రమేష్ మాట్లాడుతూ నసీరుద్దీన్ ఇంతకు ముందు కూడా ప్రజలను దృష్టిలో పెట్టుకొని చలివేంద్రం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, వారిని ప్రజలే ఇప్పటికీ మరిచిపోరని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నాగరాజు, మాజీ సర్పంచ్ జ్యోతి రమేష్, ఎల్ఎం మధు, అఖిల్, ఆజాం పాషా, ఎలకపల్లి లక్ష్మణ్, జామా మసీద్, కుబా మసీద్, సదర్లు, ఇమామ్, సొహెల్, షరీఫ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 6న జాబ్ మేళా నిర్వహణ
### జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**
జిల్లాలోని నిరుద్యోగ యువకులకు కేఎల్ గ్రూప్ సర్వీసెస్ మేడ్చల్ లో ఉద్యోగాలు కల్పించుటకు మే 6న మంగళవారం రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేఎల్ గ్రూప్ సర్వీసెస్ మేడ్చల్ సంస్థలో 50 వేర్ హౌసింగ్ అసోసియేట్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 1835 లోపు, ఉండాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 6309518695, 7093172221, 7093172221, 709317222 8985336947 సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

